# పెద్దశంకరంపేటలో ఘనంగా విఠలేశ్వర స్వామివారి రథయాత్ర



పెద్ద శంకరంపే

మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని శ్రీ విఠలేశ్వర స్వామివారి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం శోభాయాత్ర భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా సాగింది. మంగళవాయిద్యాలు, భజనలు, గోవింద నామస్మరణలతో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ఘన స్వాగతం పలికారు. ప్రత్యేకంగా అలంకరించిన రథంపై విఠలేశ్వర స్వామివారిని ఊరేగించగా, గ్రామ ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర కొనసాగింది. మార్గమధ్యంలో భక్తులు హారతులు ఇచ్చి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. మహిళలు, యువత, చిన్నారులు పెద్దఎత్తున పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు.శోభాయాత్ర సజావుగా సాగేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సి.నా.రె జయంతి సందర్భంగా కవిసమ్మేళనం



* తెలంగాణ రచయితల వేదిక జిల్లా శాఖ ఆధ్వర్యంలో నేడు నిర్వహణ

దౌల్తాబాద్, జూలై 29 (వుదయం):

తెలంగాణ రచయితల వేదిక సిద్దిపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రముఖ కవి, జ్ఞానపీఠ పురస్కార గ్రహీత డా. సి. నారాయణరెడ్డి (సి.నా.రె) జయంతి సందర్భంగా సభతో పాటు కవిసమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రచయితల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి స్రవంతి మహిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమం బుధవారం సాయంత్రం 6 గంటలకు ఎదురుగా ఉన్న దీక్ష జూనియర్ కళాశాలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సి.నా.రె సాహిత్య సేవలను స్మరించుకుంటూ నిర్వహించే ఈ కార్యక్రమంలో జిల్లాలోని కవులు, రచయితలు తమకు నచ్చిన అంశాలపై కవితలు వినిపించనున్నారని తెలిపారు. జిల్లాలోని కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రచయితల వేదిక జిల్లా శాఖ పిలుపునిచ్చింది.

# జర్నలిస్టుల హక్కుల సాధనలో అలుపెరుగని పోరాటం చేద్దాం



టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యదర్శి జి. మధు గౌడ్
జిల్లా ఐజేయు 5వ కార్యవర్గ సమావేశం

తెలకపల్లి, జులై 28 (వుదయం ప్రతినిధి) :

జర్నలిస్టులకు రావలసిన హక్కులపై, వారికి జరిగే అన్యాయంపై ప్రతి ఐజేయు కార్యకర్త పోరాటం చేయాలని టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యదర్శి జి. మధు గౌడ్ పిలుపునిచ్చారు. ఏ రాజకీయ పార్టీకి మన సంఘం అనుకూలం కానీ ప్రతికూలం కానీ కాదని, కేవలం జర్నలిస్టుల ప్రయోజనం కాపాడటమే లక్ష్యమని స్పష్టం చేశారు.నాగర్ కర్నూల్ జిల్లా ఐజేయు 5వ కార్యవర్గ సమావేశం మంగళవారం తెలకపల్లి మండల కేంద్రంలోని శివగంగ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు పి. విజయకుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథులుగా రాష్ట్ర కార్యదర్శి జి. మధు గౌడ్, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు కె. నాగరాజ్ గౌడ్, వనపర్తి జిల్లా అధ్యక్షుడు మాధవరావు సిందే, నేషనల్ కౌన్సిల్ సభ్యులు సుదర్శన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఆర్. సురేష్ కుమార్ తదితరులు హా జ ర య్యా రు . యూ ని య న్ బలోపేతమే లక్ష్యంఈ సందర్భంగా మధు గౌడ్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో మన యూనియన్ బలోపేతం కావడంతో ఇతర యూనియన్ లకు కంటగింపుగా మారిందని, మనల్ని చీల్చే కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. ఈ కుట్రల్లో మన సభ్యులు ఎవరూ పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.త్వరలోనే జిల్లాలోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కోసం పోరాటం చేస్తామని ప్రకటించారు. ఆగస్టు మొదటి వారంలో అక్రిడేషన్ కమిటీల ఏర్పాటు పూర్తవుతుందని, ఆగస్టు 15 లేదా 20 తేదీల్లోపు హెల్త్ కార్డుల గురించి ప్రకటన వస్తుందని తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించి 1/3 బస్సు పాస్ ల ప్రాసెసింగ్ జరుగుతుందని, త్వరలోనే పూర్తవుతుందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఉచిత బస్ పాస్ సౌకర్యం కోసం యూనియన్ విడతల వారీగా పోరాటం చేస్తుందని అన్నారు. యూనియన్, ప్రెస్ అకాడమీ, ప్రభుత్వం వేర్వేరని, ఒక దానికి ఒకటి లంకెపెట్టి అపఖ్యాతి పాలు చేసే ప్రయత్నాలను సభ్యులు అప్రమత్తంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. యూనియన్ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారిని ఎవరినీ ఉపేక్షించబోమని హెచ్చరించారు. తీర్మానాలు సంఘ ఐక్యతకు విచ్ఛిన్నం చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సమావేశంతీర్మానించింది.జిల్లాలోని జర్నలిస్టులకు అక్రిడేషన్ ఇవ్వడంలో ఉన్న ఇబ్బందులపై కలెక్టర్ ను కలిసి వినతి పత్రం ఇవ్వాలని, మూడవ అక్రిడేషన్ కమిటీ సమావేశం త్వరితగతిన నిర్వహించాలని నిర్ణయించారు. వాట్సాప్ గ్రూపులలో ఇతర యూనియన్ లలో ఉన్నవారి పేర్లను గుర్తించి సరిచేయాలని కూడా సమావేశం తీర్మానించింది. జిల్లా అధ్యక్షుడు పి. విజయకుమార్ మాట్లాడుతూ గత ఏడాది కాలంగా యూనియన్ బలోపేతానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కల్వకుర్తి, అచ్చంపేట తదితర నియోజకవర్గాల్లో జర్నలిస్టుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించామని వివరించారు.మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు నాగరాజ్ గౌడ్, వనపర్తి జిల్లా అధ్యక్షుడు మాధవరావు సిందే మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా ఐజేయు చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు.

# బీజేపీ చండూరు మున్సిపల్ అధ్యక్షుడిగా భూతరాజు శ్రీహరి



•పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపు

చండూరు, జూలై 28 (వుదయం):

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) చండూరు మున్సిపల్ అధ్యక్షుడిగా భూతరాజు శ్రీహరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విద్యార్థి దశ నుంచే ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసిన ఆయన, ప్రస్తుతం నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడిగా మంచి గుర్తింపు పొందారు.శ్రీహరి నూతన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఆయనకు పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో పార్టీని బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు క్రమశిక్షణతో కృషిచేయాలని ఈ సందర్భంగా నేతలు ఆకాంక్షించారు.తనపై నమ్మకంతో మున్సిపల్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి శ్రీహరి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్థానిక ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, పార్టీ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎల్‌నినో పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు చేయాలి



*రైతు నేస్తం కార్యక్రమంలో ఏడీఏ బాబు నాయక్ సూచనలు

దౌల్తాబాద్, జూలై 29 (వుదయం):

ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు తక్కువ నీటి అవసరం ఉండే పంటలను ఎంపిక చేసుకుని సాగు చేయాలని గజ్వేల్ వ్యవసాయ సహాయ సంచాలకుడు (ఏడీఏ) బాబు నాయక్ సూచించారు. మంగళవారం రాయపోల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన 'రైతు నేస్తం' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. వర్షపాతం అనిశ్చితంగా ఉండే పరిస్థితుల్లో నీటిని పొదుపుగా వినియోగిస్తూ, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని రైతులకు సూచించారు.

సాంకేతిక వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ద్వారా తక్కువ ఖర్చుతో మెరుగైన దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. పంటల ఎంపిక, సాగు విధానాలు, నీటి యాజమాన్యం, దిగుబడులు పెంచే ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమం అనంతరం రైతులు అడిగిన పలు సందేహాలకు వ్యవసాయ అధికారులు సమాధానాలు ఇచ్చి నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్. నరేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు రజిత, శిరీష, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రేడియల్ రోడ్డు కోసం భూములు కోల్పోతున్న రైతులకు చెక్కులు పంపిణి



వికారాబాద్ జిల్లా పూడూరు
వుదయం ప్రతినిధి జూలై 29,

వికారాబాద్ జిల్లా పరిగిమండలం 3 గ్రామాలకు చెందిన రైతులకు 66 ఎకరాల భూమికి గాను రూ.16.2278 కోట్ల నష్టపరిహార చెక్కుల పంపిణీ,

భూములు కోల్పోతున్న రైతుల సంక్షేమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా తీసుకుంటుందని, వారికి ఎలాంటి అన్యాయం జరగకుండా మార్కెట్ విలువకు అనుగుణంగా పూర్తి నష్టపరిహారం అందజేస్తున్నామని పరిగి ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం పరిగి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్డీవో వాసుచంద్ర తో కలిసి రేడియల్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న అల్లాపూర్, గూడూరు, దొంగ ఎంకేపల్లి గ్రామాలకు చెందిన రైతులకు 66 ఎకరాల భూమికి గాను రూ.16 కోట్ల 22 లక్షల 78 వేల (రూ.16.2278 కోట్లు) నష్టపరిహార చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, రైతు సంక్షేమం అనే రెండు లక్ష్యాలను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన జాతీయ రహదారులు, రేడియల్ రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులు, విద్యుత్ సబ్‌స్టేషన్లు వంటి మౌలిక సదుపాయాల నిర్మాణం ఎంత ముఖ్యమో, వాటి కోసం భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయడం కూడా అంతే ముఖ్యమని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం రైతుల త్యాగాన్ని గౌరవిస్తూ చట్టబద్ధంగా, పారదర్శకంగా మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం అందజేస్తోందన్నారు. రైతులు ప్రభుత్వంపై విశ్వాసం ఉంచి అభివృద్ధి కార్యక్రమాలకు స్వచ్ఛందంగా సహకరిస్తుండటం అభినందనీయమని, అలాంటి ప్రతి రైతుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

పరిగి ప్రాంత అభివృద్ధిలో భాగంగా పరిగి-వికారాబాద్ జాతీయ రహదారి అభివృద్ధి, పరిగి-షాద్‌నగర్ రహదారి విస్తరణ, రేడియల్ రోడ్డు నిర్మాణం, లగచర్ల వరకు రహదారి అనుసంధానం, రీజినల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టు, కె.పి. లక్ష్మీదేవిపల్లి సాగునీటి ప్రాజెక్టు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే పరిగి ప్రాంతానికి రవాణా, వ్యవసాయం, పారిశ్రామిక రంగాల్లో విశేష పురోగతి సాధ్యమవుతుందని, వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని పేర్కొన్నారు.

నష్టపరిహార చెక్కులు అందుకున్న రైతులు రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తమకు న్యాయమైన పరిహారం అందజేసి గౌరవించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ, ప్రాంత అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో వాసుచంద్ర , పరిగి ఎమ్మార్వో, దోమ ఎమ్మార్వో, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పార్థసారథి పంతులు, వైస్ చైర్మన్ రాజా బుల్లారెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, రైతులు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి



* ఎస్ఐఆర్ గ్రామసభలో అధికారులు, ప్రజాప్రతినిధుల పిలుపు

దౌల్తాబాద్, జూలై 29 (వుదయం):

సమగ్ర ఓటరు నమూనా ప్రక్రియ (ఎస్ఐఆర్)లో భాగంగా ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మంగళవారం రాయపోల్ మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ మాసంపల్లి రాజు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించినట్లు జీపీవో నర్సింలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి కుటుంబానికి ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేసి తిరిగి సేకరించామని, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను కూడా పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఓటు హక్కు కలిగిన ప్రతి అర్హుడు తప్పనిసరిగా ఓటరు జాబితాలో తన పేరు నమోదు చేసుకోవాలని, వివరాల్లో పొరపాట్లు ఉంటే వాటిని సరిచేసుకునే అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.అలాగే మరణించిన ఓటర్ల పేర్లను సంబంధిత ఆధారాలతో ఓటరు జాబితా నుంచి తొలగించే ప్రక్రియను కూడా చేపడుతున్నట్లు తెలిపారు. ఓటరు జాబితా పారదర్శకంగా, ఖచ్చితంగా ఉండేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం తమ ఓటరు వివరాలను ఒకసారి పరిశీలించి అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపుల కోసం సంబంధిత అధికారులను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ హనుమంతు రాజు, బీఎల్‌వోలు పద్మ, ఆగమ్మ, ఆశా వర్కర్ రజిత, రేషన్ డీలర్ హరిబాబు, బీఆర్ఎస్ నాయకులు రాజిరెడ్డి, నవీన్ గౌడ్, దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెంకటరెడ్డి, అశోక్, బీజేపీ నాయకుడు బాలకృష్ణ, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కల్వకుంటలో SIR పై సమీక్ష సమావేశం



మెదక్ జిల్లా వుదయం

నిజాంపేట మండల కల్వకుంట గ్రామంలో SIR ప్రక్రియలో భాగంగా స్థానిక నిజాంపేట్ MRO శ్రీనివాస్ అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యాలయం నందు SIR సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. SIR 100 శాతం పూర్తి చేయుటకు సహకరించిన BLOలను, BLAలను, ఇతరులను MRO అభినందించారు. అలాగే MRO డోర్ టు డోర్ విసిట్ లో షిఫ్టింగ్ అయిన ఓటర్లకు వివరించగా సుమారు 20 ఓట్లు అప్పటికప్పుడు తిరిగి కల్వకుంట గ్రామంలోకి ఆన్లైన్ ద్వారా మార్చుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్అందె కొండల్ రెడ్డి ఉపసర్పంచ్ శ్యామల శివరాముల పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్ , జూనియర్ అసిస్టెంట్ రమేష్ , BLO లు బేగం, రజిత,పద్మ, BLA లు, మోహన్ రెడ్డి, తదితరలు పాల్గొనడం జరిగింది.

# స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి



పాలెంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన ఏబీవీపీ

బిజినేపల్లి, జులై 28 (వుదయం ప్రతినిధి) :

తెలంగాణ రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఆరోపిస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్,పాలెం శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ శవయాత్ర నిర్వహించి దహనం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్నమొత్తం స్కాలర్‌షిప్ మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.దహనం చేయడానికి విద్యార్థులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకుని దిష్టిబొమ్మను ఆర్పే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.దే విద్యార్థులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది శాంతన్ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ ఎబివిపి జిల్లా కన్వీనర్ శాంతన్ మాట్లాడుతూ, నీట్ విద్యార్థుల సమస్యలపై కొడంగల్‌లో ముఖ్యమంత్రి ధర్నా నిర్వహించడం స్వాగతించదగిన విషయమే అన్నారు. అయితే అదే సమయంలో తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది మంది పేద విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం నెలల తరబడి ఎదురుచూస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం తీవ్ర విచారకరం అని విమర్శించారు. ప్రభుత్వానికి నీట్ విద్యార్థుల బాధలు కనిపిస్తున్నప్పుడు, తెలంగాణలోని ప్రభుత్వ, ఎయిడెడ్, డిగ్రీ, యూనివర్సిటీ, గురుకుల విద్యార్థుల ఆర్థిక ఇబ్బందులు ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల కాకపోవడంతో వేలాది మంది విద్యార్థులు కళాశాలల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పరీక్షలు, అడ్మిషన్లు, సర్టిఫికెట్లు వంటి అంశాల్లో తీవ్ర సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు.ప్రభుత్వం ఎన్నికల సమయంలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, 10 వేల కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేయాలని, తక్షణమే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న మొత్తం స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని ఎబివిపి డిమాండ్ చేసింది. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హె చ్చ రిం చిం ది . " వి ద్యా ర్థు ల భవిష్యత్తుతో రాజకీయాలు చేయొద్దు. నీట్ విద్యార్థులకు చూపుతున్న చొరవనే తెలంగాణ పేద విద్యార్థులపైనా చూపించాలి" అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగన మోని బంగారు బాబు, బిజినపల్లి మండల కన్వీనర్ జీవన్, పాలెం టౌన్ సెక్రటరీ విష్ణు, నాగర్ కర్నూల్ నగర కార్యదర్శి ప్రసాద్ కుమార్, నగర సంయుక్త కార్యదర్శి శివ, భరత్, సందీప్, రెహ్మాన్, మార్కండేయ, మురళి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత చిన్న పిల్లల గుండె వైద్య శిబిరం విజయవంతం

72 మందికి పరీక్షలు - 23 మందికి శస్త్రచికిత్స అవసరం

నాగర్‌కర్నూల్, జులై 28 (వుదయం ప్రతినిధి) :



నాగర్‌కర్నూల్ జిల్లా పాలెం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మంగళవారం అపోలో హాస్పిటల్స్ సౌజన్యంతో నిర్వహించిన ఉచిత పీడియాట్రిక్ కార్డియాలజీ శిబిరం విజయవంతంగా ముగిసింది.ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కె.కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "చిన్నారుల్లో పుట్టుకతో వచ్చే గుండె జబ్బులను ప్రారంభ దశలోనే గుర్తించడం వల్ల సకాలంలో మెరుగైన వైద్య చికిత్స అందించి వారి భవిష్యత్తును ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దవచ్చు. గ్రామీణ ప్రాంత ప్రజల కోసం అందుబాటులోకి తెచ్చిన ఇటువంటి ప్రత్యేక వైద్య శిబిరాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలి" అని పిలుపునిచ్చారు.72 మందికి పరీక్షలు 23 మందికి సర్జరీ సూచనహైదరాబాద్ అపోలో ఆసుపత్రికి చెందిన ప్రముఖ పీడియాట్రిక్ కార్డియాలజిస్టుల బృందం శిబిరంలో మొత్తం 72 మంది చిన్నారులకు అత్యాధునిక పరికరాలతో గుండె సంబంధిత లోతైన వైద్య పరీక్షలు నిర్వహించింది.పుట్టుకతో వచ్చే గుండె లోపాలు, గుండెలో రంధ్రాలు ASD/ VSD, గుండె కవాటాల సమస్యలు, గుండెకండరాల బలహీనత, అసాధారణ పల్స్ రేట్ మరియు శ్వాసకోశ ఇబ్బందులపై ప్రత్యేకంగా పరీక్షలు చేశారు.పరీక్షల అనంతరం సాధారణ సమస్యలు ఉన్న వారికి ఉచితంగా ఔషధాలు, వైద్య సలహాలు అందించారు. ప్రత్యేక వైద్యం అవసరమైన 23 మంది చిన్నారులకు శస్త్రచికిత్స అవసరమని శస్త్రచికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని అపోలో హాస్పిటల్స్‌కు తీసుకెళ్లేందుకు అవసరమైన ప్రణాళికను సిద్ధం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి, ఆర్.బి.ఎస్.కె ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, డిప్యూటీ డెమో రాజగోపాలాచారి, RBSK వైద్య బృందం, డిస్ట్రిక్ట్ వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, అపోలో ఆస్పత్రి నిపుణులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జూరాల జోరు.. జలవిద్యుత్ హోరు!

* నిండుకుండలా ప్రియదర్శిని.. కృష్ణమ్మ పరవళ్లు
* పోటెత్తుతున్న వరద.. శ్రీశైలంలోకి కదలిక

ధరూర్ జూలై 28 (వుదయం బ్యూరో)

ఎగువన కురుస్తున్న వర్షాల ధాటికి కృష్ణమ్మ ఉరకలెత్తుతోంది! నారాయణపూర్ నుంచి ప్రచండ వేగంతో వచ్చి చేరుతున్న వరదతో జూరాల ప్రాజెక్టు మెరిసిపోతోంది. 30 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు కావడంతో జలాశయం నిండుకుండలా మారి కళకళలాడుతోంది. కృష్ణా నది ప్రవాహం ఊపందుకోవడంతో ప్రాజెక్టు అధికారులు జలవిద్యుత్ కేంద్రాన్ని యాక్టివేట్ చేశారు.రెండు విద్యుత్ యూనిట్ల ద్వారా ఉత్పత్తి ప్రారంభించి, 14 వేల క్యూసెక్కుల నీటిని శ్రీశైలం దిశగా పరుగులు తీయిస్తున్నారు. రానున్న గంటల్లో ఎగువ నుంచి ఇన్‌ఫ్లో మరింత పెరిగే ఛాన్స్ ఉండటంతో డ్యామ్ అధికారులు అప్రమత్తమయ్యారు. ఎప్పటికప్పుడు ప్రవాహాన్ని అంచనా వేస్తూ ప్రాజెక్టు నిర్వహణను సర్దుబాటు చేస్తున్నారు.

# సత్తుపల్లి కాంగ్రెస్ బీఎల్ఏ సమావేశం



ఖమ్మం
జులై 28 (వుదయం ప్రతినిధి)

సత్తుపల్లి పట్టణం లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్ లో మంగళవారం నిర్వహించిన సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి బిఎల్ఏ ల సమీక్షా సమావేశంలో సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ మరియు ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ సత్తుపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ దయడ రవీంద్ర మరియు పార్లమెంట్ ఇంచార్జ్ గోపిశెట్టి రాఘవేంద్ర రావు ముఖ్య అతిథి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే రాగమయి దయానంద్ డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరవేయడంలో బిఎల్ఏల పాత్ర అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా నమోదు, సవరణలు మరియు రాబోయే కార్యక్రమాలపై కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏలకు వారు పలు దిశా నిర్దేశాలు చేశారు. కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి, కల్లూరు మున్సిపల్ చైర్మన్ లు, వైస్ చైర్మన్ లు, ఏఎంసి చైర్మన్ లు, వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్స్,సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండలాల మరియు సత్తుపల్లి, కల్లూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ బిఎల్ఎ లు, 5 మండలాల, పట్టణాల కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు , సత్తుపల్లి నియోజకవర్గం అన్ని గ్రామాల సర్పంచ్‌లు,వార్డ్ మెంబర్స్,సత్తుపల్లి నియోజకవర్గం మండల స్థాయి ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు పుచ్చకాయల సోమిరెడ్డి కారస చంద్రశేఖర్ రెడ్డి గడిపర్తి శ్రీనివాసరావు కారుమంచి ప్రసాద్ రంగారెడ్డి కార్యకర్తలు, మహిళలు, యూత్, నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వజ్రా రైస్ మిల్లులో ఎలాంటి అక్రమాలు లేవు



- వట్టే జానయ్యపై తప్పుడు ప్రచారం: టీఆర్పీ జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య

సూర్యాపేట,
జులై 28 : వుదయం ప్రతినిధి

రైస్ మిల్లులపై వస్తున్న ఆరోపణలు రాజకీయ కుట్రలో భాగమేనని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆరోపించారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వజ్రా రైస్ మిల్లులో అక్రమాలు లేవు"టీఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్న వజ్రా రైస్ మిల్లులో ఎలాంటి అక్రమాలు జరగలేదు. గత నాలుగేళ్లుగా ప్రభుత్వ బియ్యం సరఫరా కార్యక్రమంలో ఆ మిల్లు క్రమం తప్పకుండా సేవలందిస్తోంది" అని ఆయన స్పష్టం చేశారు.వట్టే జానయ్యపై వస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, రాజకీయంగా ఆయనను దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.సమస్యలకు మిల్లర్లు కారణం కాదురాష్ట్రంలో గోదాముల కొరత కారణంగా మిల్లర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, లారీలను రోజుల తరబడి నిలిపివేయాల్సిన పరిస్థితి వస్తోందని తెలిపారు. "అలాంటి సమస్యలకు మిల్లు యాజమాన్యాన్ని బాధ్యులను చేయడం సరికాదు" అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులు పండించిన ధాన్యానికి ప్రారంభంలో మంచి ధర లభించినా, అనంతరం ధర తగ్గడంతో రైతులు నష్టపోయారని ఆరోపించారు. రైతులు, మిల్లర్ల సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం వారిపై ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. ప్రభుత్వానికి 2 డిమాండ్లుశ్వేతపత్రం విడుదల: రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు, ఏయే మిల్లులకు కేటాయించిందనే అంశాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి. పారదర్శక విచారణ: వాస్తవాలు వెలుగులోకి రాకముందే ఆరోపణలు చేయడం మానుకోవాలి. పారదర్శకంగా విచారణ నిర్వహించి నిజానిజాలు ప్రజలకు వెల్లడించాలి. రాజకీయ కక్షసాధింపులకు పాల్పడకుండా రైతులు, మిల్లర్ల ప్రయోజనాలు కాపాడే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.పాల్గొన్నవారు ఈ సమావేశంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు కోనే మంజుల గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ నినో నేపథ్యంలో పంటల మార్పు



- సొర, బీర, కీర సాగును ప్రోత్సహించండి;కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట,
జులై 28 : వుదయం ప్రతినిధి

వర్షాభావ పరిస్థితులు, ఎల్ నినో ప్రభావం వల్ల ఈ ఏడాది సాగునీటి కొరత తీవ్రంగా ఉండే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. రైతులు సాంప్రదాయ వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ, ఆరుతడి పంటల వైపు మళ్లాలని సూచించారు.నడిగూడెంలో నిర్వహించిన 'రైతు నేస్తం' 100వ ఎపిసోడ్ కార్యక్రమంలో భాగంగా ఆయన గ్రామానికి చెందిన రైతులు దున్న రవి, రమణ తమ పొలాల్లో సాగు చేసిన సొరకాయ, బీరకాయ, కీర దోసకాయ తోటలను స్వయంగా పరిశీలించారు. తక్కువ నీటితో అధిక దిగుబడి సాధిస్తున్న రైతుల నైపుణ్యాన్ని అభినందించారు.వరికి ఎక్కువ నీరు, ఆరుతడికి తక్కువఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "ఒక ఎకరం వరి సాగుకు ఏకంగా 45 నుంచి 55 లక్షల లీటర్ల నీరు అవసరం. అదే పత్తికి 25 లక్షల లీటర్లు, ఇతర ఆరుతడి పంటలకు ఇంకా తక్కువ నీరు సరిపోతుంది" అని వివరించారు."ప్రస్తుత పరిస్థితుల్లో సాగర్ కాలువల ద్వారా సాగునీరు రావడం కష్టం. ఉన్న అరకొర నీటితో ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవడమే శ్రేయస్కరం" అని స్పష్టం చేశారు. కూరగాయలు, ఆయిల్ పామ్ తో స్థిర ఆదాయంరైతులకు నిలకడైన ఆదాయం అందించేందుకు కూరగాయల సాగు, ఆయిల్ పామ్ తోటలు ఎంతగానో ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న కూరగాయల సాగు ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చని, ఆయిల్ పామ్ దీర్ఘకాలికంగా ఆదాయం ఇస్తుందని సూచించారు.పాల్గొన్నవారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తిరుపతమ్మ, మండల ప్రత్యేక అధికారి దామోదర్ రెడ్డి, తహసిల్దార్ మంగ, ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఎడిఎ జ్ఞానేశ్వరి, ప్రశాంతి, ఎంఏఓ మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# మధిర అభివృద్ధిపై పట్టణ కాంగ్రెస్ పార్టీ కీలక సమావేశం



మధిర,
జూలై,28,వుదయం ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో డెవలప్మెంట్ కమిటీ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, డివిజన్ అధ్యక్షులతో కీలక సమావేశం నిర్వహించారు. మధిర పట్టణ అభివృద్ధి కోసం ఇటీవల విడుదలైన 62 కోట్ల అభివృద్ధి నిధులను సమర్థవంతంగావి నియోగించడంచేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.ప్రజలకు ఉపయోగపడే పనులను వేగంగా పూర్తి చేయాలని నాయకులునిర్ణయించారు.అనంతరం గతంలో మంజూరైన మధిర రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని ఆర్ అండ్ బి అధికారులు, ఏఈ మరియు జేఈలతో కలిసి పరిశీలించారు. ఈ పరిశీలనలో మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత,వైస్ చైర్మన్ కోన ధనికుమార్,మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్, కౌన్సిలర్లు,డెవలప్మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం,వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి,మిరియాల రమణ గుప్తా, రంగా శ్రీనివాసరావు, తూములూరి రాజా,14 వార్డు కౌన్సిలర్ వెంకట్రావు,మధిర రామాలయం చైర్మన్ వంగవీటి రాజశేఖర్ పాల్గొన్నారు. మధిర పట్టణ అభివృద్ధిలో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం కీలక మైలురాయిగా నిలుస్తుందని ప్రాజెక్టు పూర్తయితే ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని నాయకులు పేర్కొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,ఇంటర్న్‌షిప్ పై అవగాహన



మధిర,
జూలై 28, వుదయం ప్రతినిధి:

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మధిరలో కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో,హనీవెల్ మల్టీ నేషనల్ కంపెనీ,భారత్ కేర్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో, కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ సమన్వయంతో సైబర్ సెక్యూరిటీ,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ అంశాలపై అవగాహన కార్యక్రమం ని ర్వ హిం చ బ డిం ది . ఈ సందర్భంగా ఆగస్టు నెలలో నిర్వహించనున్న సర్టిఫికెట్ కోర్సు, దాని ప్రాముఖ్యత, కోర్సులో బోధించనున్న అంశాలు,కోర్సు పూర్తిచేసిన విద్యార్థులకు లభించే ఇంటర్న్‌షిప్,ఉపాధి అవకాశాల గురించి ప్రధాన వక్త, సీనియర్ కోఆర్డినేటర్ వేకనూరి నాగసాయి విద్యార్థులకు సవివరంగా వివరించారు. ఈ కోర్సు ద్వారా విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకొని భవిష్యత్తులో మెరుగైన ఉద్యోగ అవకాశాలను పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన కళాశాల వైస్ ప్రిన్సిపాల్, కెరీర్ గైడెన్స్ కమిటీ సభ్యురాలు జి.అరుణ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని నైపుణ్యాలను పెంపొందించుకోవడం ఎంతో అవసరమని, ఇటువంటి సర్టిఫికెట్ కోర్సులను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కెరీర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ డా. ఎస్. ఇందిర మాట్లాడుతూ, ఈ కోర్సు ద్వారా విద్యార్థులకు పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు, ఇంటర్న్‌షిప్ అవకాశాలు లభిస్తాయని, విద్యార్థులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు.కెరీర్ గైడెన్స్ సెల్ కమిటీ సభ్యురాలు, కామర్స్ అధ్యాపకురాలు డా. పి. సుజాత మాట్లాడుతూ, సాంకేతిక విద్యతో పాటు సైబర్ భద్రతపై అవగాహన ప్రతి విద్యార్థికి అవసరమని,ఈ కార్యక్రమం వారి భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులతో పాటు అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రైవేటీకరణ ఆపాలి




మధిర,
జూలై 28, వుదయం ప్రతినిధి:

యాదాద్రి పవర్ జనరేటింగ్ స్టేషన్లో ప్రైవేటీకరణను నిలిపివేయాలని, విద్యుత్ ఉద్యోగులకు పిఆర్సి, అమలు చేయాలని, ఖాళీలు పోస్టులు ,భర్తీ చేయాలని, అందరికీ పెన్షన్ సౌకర్యం కలగజేయాలని ,ఆర్టిజన్ సమస్యల పరిష్కరించాలని, పెన్షనర్లకు మెడికల్ సౌకర్యం కల్పించాలని రెగ్యులర్ ప్రమోషన్ లు ఇవ్వాలని తదితర 14 డిమాండ్లతో రాష్ట్ర పవర్ జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగముగా మధిర డివిజనల్ ఇంజనీర్ వారి కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసనను వ్యక్తము చేసినారు. ఈ కార్యక్రమంలో పవర్ జేఏసీ జిల్లా కన్వీనర్ వై వి ఆనంద్ కుమార్ , ముఖ్య అతిథిగా డివిజనల్ ఇంజనీర్ బండి శ్రీనివాసరావు, ఏ డి ఈ అనూరాధ, ట్రేడ్ యూనియన్ ల నాయకులు 1104 కే శ్రీనివాసరావు, 327 నాయకులు నర్సిరెడ్డి, సిఐటియు నాయకులు ఎం. ప్రసాద్, ఇంజనీర్స్ నాయకులు రామకృష్ణ, డిప్లమా ఇంజనీర్స్ నాయకులు శ్రీధర్, మధిర పట్టణ ఏ ఇ అనిల్,కోటేశ్వరరావు, హుస్సేన్, రాజరత్నం, శ్రీధర్, సాయి శ్రీధర్ సంక్షేమ సంఘాల ప్రతినిధులు ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.

# దమ్మపేట ప్రధాన రహదారి పై మట్టి తొలగింపు



దమ్మపేట, జూలై 28,
(వుదయం ప్రతినిధి) :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట ప్రధాన రహదారి పై డివైడర్ కి ఇరువైపులా చేరిన మట్టి వలన రోడ్డు వెంబడి షాపు యజమానులకు అసౌకర్యం కలుగుతున్న పిర్యాదులు మేరకు మంగళవారం డోజర్ తో రోడ్డు పై మట్టిని తొలగించి రోడ్డు ప్రక్కన ఉన్న గుంతలను పూడ్చి, సిమెంట్ రోడ్లకు ర్యాంపులుగా పోయించిన సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బండి అనంత్ కుమార్, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, రూపా రాంబాబు, సిబ్బంది మహాదేవ సాయి, పగడాల గోపి, గొల్లపల్లి కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ అమలులో జాప్యం తగదు




-ఉద్యోగుల ఆరోగ్యంతో చెలగాటం ఆడొద్దు: టి పి టి ఎఫ్

సూర్యాపేట
జులై 28వుదయం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు మరియు పెన్షనర్లకు సమగ్ర ఆరోగ్య భద్రత కల్పించే ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌ను వెంటనే అమలు చేయాలని* తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టి పి టి ఎఫ్) సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బండారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పుప్పాల వీరన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కోతలు వేశారు.. సేవలు లేవు"ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల మూల వేతనం నుండి 1.5 శాతం నగదును మే నెల నుండి మినహాయిస్తున్నప్పటికీ, నేటికీ ఆరోగ్య పథకాన్ని అమలులోకి తేకపోవడంపై ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు" అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యం కోసం లక్షలు.. ఆర్థిక సంక్షోభంరాష్ట్ర ఏర్పాటు నుంచి ఇప్పటివరకు లక్షలాదిమంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు రాష్ట్ర అభివృద్ధికి అంకితభావంతో సేవలందిస్తున్నారని, అయితే అనారోగ్యం వచ్చినప్పుడు నాణ్యమైన వైద్య సేవలు పొందడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గుండె, కిడ్నీ, క్యాన్సర్ వంటి వ్యాధుల చికిత్సలకు, అత్యవసర శస్త్రచికిత్సలకు లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందని, ఈ పరిస్థితి ఉద్యోగుల కుటుంబాలను తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెడుతోందని ఆరోపించారు. ప్రభుత్వానికి 5 డిమాండ్లుసమగ్ర హెల్త్ కార్డులను వెంటనే అందించి వైద్య సేవలు ప్రారంభించాలిఅన్ని ఎంపానెల్ ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో నగదురహిత వైద్య సేవలు అందుబాటులోకి తేవాలిపెండింగ్‌లో ఉన్న మెడికల్ రీయంబర్స్‌మెంట్ బిల్లులను వెంటనే చెల్లించాలిఅత్యవసర చికిత్సలకు ఆలస్యం లేకుండా అనుమతులు మంజూరు చేయాలిఉద్యోగ సంఘాలతో చర్చించి హెల్త్ స్కీమ్‌లోని లోపాలను సరిదిద్దాలి"హెల్త్ కార్డు అనేది ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చే ప్రత్యేక సౌకర్యం కాదు. వారు అందించిన సేవలకు ఫలితంగా లభించాల్సిన ప్రాథమిక హక్కు" అని వారు స్పష్టం చేశారు. వాయిదాలు వద్దు.. లేకుంటే ఉద్యమం"ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులు,పెన్షనర్లసంక్షేమం పట్ల నిజమైన చిత్తశుద్ధి కలిగి ఉంటే హెల్త్ కార్డుల అమలును ఇకపై వాయిదా వేయకుండా తక్షణమే ప్రారంభించాలి. లేనిపక్షంలో రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాలన్నింటినీ ఏకం చేసి ప్రజాస్వామ్యబద్ధమైన ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం" అని టి పి టి ఎఫ్ జిల్లా శాఖ హెచ్చరించింది.

# లక్ష్యంతో చదివితేనే ఉన్నత శిఖరాలు: కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



కోదాడ,
జూలై 28 (వుదయం )

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివితేనే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలో ఆకస్మికంగా పర్యటించిన ఆయన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యా ప్రమాణాలను పరిశీలించారు. తరగతిగదిలోకివెళ్ళి విద్యార్థులతో కాసేపు ముచ్చటించిన కలెక్టర్, వారితో కలిసి బెంచీపై కూర్చుని పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. క్రమశిక్షణతో చదువుకోవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని ఆదేశించారు. అనంతరం కోదాడలోని బాలాజీనగర్‌లో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను కలెక్టర్ పరిశీలించారు. ఇళ్ల నిర్మాణం, డ్రైనేజీ, విద్యుత్, తాగునీటి వంటి మౌలిక సదుపాయాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు ఇళ్ల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న చిన్నపాటి పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, తహసీల్దార్ సంతోష్ కిరణ్, హౌసింగ్ ఏఈ జెఎస్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి సమగ్ర ప్రణాళికలతో ముందుకు సాగాలి: కలెక్టర్ అంకిత్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
జులై 28 (వుదయం ప్రతినిధి)

గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి గ్రామాల అభివృద్ధిని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. అలాగే ఎల్‌నీనో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు కార్యాచరణ చేపట్టాలని, రైతులను ఆరుతడి పంటలు, ఆయిల్ పామ్ సాగు వైపు ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతి 45 రోజులకు ఒకసారి నిర్వహించే మండల ప్రజా పరిషత్ సాధారణ సమావేశాల సందర్భంగా జూలూరుపాడు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండలంలోని 23 గ్రామపంచాయతీల్లో వివిధ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు, భవిష్యత్ కార్యాచరణపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.

జలసిరి కార్యక్రమం కింద ఇంకుడు గుంతలు, ఫారం పాండ్లు, పర్‌కొలేషన్ ట్యాంకులు, కమ్యూనిటీ మరుగుదొడ్ల నిర్మాణాన్ని విస్తృతంగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. భూగర్భ జలాల సంరక్షణకు ఈ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో సుమారు 40 మిల్లీమీటర్ల వర్షపాతం లోటు నమోదైందన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదైనా, ఈ ఏడాది ఎల్‌నీనో ప్రభావంతో అధిక ఉష్ణోగ్రతలు, వేడి గాలుల ప్రభావం కనిపిస్తోందని తెలిపారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ, నీటిపారుదల, పశుసంవర్ధక, విద్య తదితర శాఖలు సమన్వయంతో కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తున్నాయని చెప్పారు. గత సీజన్‌లో జిల్లాలో సుమారు 42 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం, 70 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. రైతులు వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్, మొక్కజొన్న, పప్పుధాన్యాలు, ఇతర ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా సుమారు 25 సంవత్సరాల పాటు స్థిరమైన ఆదాయం పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పత్తి, కూరగాయల సాగును కూడా ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.విద్యార్థులు, అంగన్‌వాడీ కేంద్రాల పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని సౌకర్యాలు పూర్తి స్థాయిలో చేరేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.జడ్పీ సీఈవో నాగలక్ష్మి ప్రాధాన్యత ఇచ్చి పనులు చేపడతామని తెలిపారు. రైతుల్లో అవగాహన కల్పించి భూగర్భ జలాల సంరక్షణకు ప్రతి గ్రామంలో ఫారం పాండ్లు, పర్‌కొలేషన్ ట్యాంకులు ఏర్పాటు చేసేలా సర్పంచులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. అనంతరం వివిధ శాఖల అధికారులు మండలంలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని వివరించారు. సమావేశంలో మండల ప్రత్యేక అధికారి శైలజ, తహసీల్దార్ శ్రీనివాస్, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

# ఎల్ నినో: ప్రత్యామ్నాయ పంటలే శరణ్యం



యాదాద్రి భువనగిరి జిల్లా

ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం గణనీయంగా తగ్గిన నేపథ్యంలో రైతులు ముందస్తు ప్రణాళికతో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తెలిపారు. మంగళవారం రాజా పేట మండలం లో ఏర్పాటు చేసిన రైతు వేదిక లో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లడుతూ వాతావరణం పరిస్థితులకు అనుగుణంగా పంటలు వేయాలని రైతులకు అవగహన కల్పించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగిస్తూ, నీటి అవసరం ఉన్న ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.నీటి లభ్యత బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలని అన్నారు.రైతులు సంప్రదాయ పంటలపైనే ఆధారపడకుండా జొన్నలు, పెసలు, మినుములు, కంది ఆముదం వంటి పంటలపై దృష్టి సారించి, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా లాభదాయకమైన పంటలను ఎంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహణ

యాదాద్రి భువనగిరి జిల్లా



ప్రపంచ హెపటైటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు భువనగిరి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్) లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హెపటైటిస్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (DM&HO) డా. ఎం. మనోహర్ హాజరై మాట్లాడారు. హెపటైటిస్ వ్యాధిని సరైన అవగాహన, సకాలంలో తీసుకునే నివారణ చర్యల ద్వారా పూర్తిగా నివారించవచ్చని తెలిపారు. ప్రతి ఇంటి నుంచే అవగాహన ప్రారంభమై సమాజంలోని ప్రతి వర్గానికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే హెపటైటిస్ వ్యాధి నిర్ధారణ, చికిత్స మరియు నిర్వహణ కోసం ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత మందులు, వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో PONVHCP డా. ఎన్. వంశీకృష్ణ, RMO డా. చక్రధర్, డా. రాజేందర్, డా. విజయ్ పటేల్, డా. మధురిమ (మైక్రోబయాలజీ విభాగాధిపతి), డా. ఉదయశ్రీ, డా. సుజాత, ప్రోగ్రామ్ అధికారులు డా. రామకృష్ణ, డా. వీణ పాల్గొని హెపటైటిస్ నివారణ, చికిత్స మరియు ప్రజల్లో అవగాహన పెంపుపై ప్రసంగించారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన నర్సింగ్ అధికారులకు హెపటైటిస్‌బి టీకాలు అందజేశారు.అదేవిధంగా ఆరోగ్య, వైద్య శాఖ మరియు SCEED స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత హెపటైటిస్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక ప్రమాద (High Risk) వర్గాలకు చెందిన 100 మందికి పైగా వ్యక్తులకు హెపటైటిస్ పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది, నర్సింగ్ కళాశాల విద్యార్థులు మరియు ఇతర ఆరోగ్య శాఖ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వరి సాగుకు ప్రత్యామ్నాయ పంటలు

యాదాద్రి భువనగిరి జిల్లా



మంగళవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామం లో క్లస్టర్ రైతు వేదిక లో నిర్వహించిన ప్రత్యామ్నాయ పంటల పై అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పాల్గొని రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం గణనీయంగా తగ్గిన నేపథ్యంలో రైతులు ముందస్తు ప్రణాళికతో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేపట్టాలని సూచించారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని అధిక నీటి అవసరం ఉన్న వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగలిగే, మార్కెట్ లో మంచి డిమాండ్ మరియు లాభదాయకత ఉన్నప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు త్రాగునీరు, సాగునీరు ప్రతి ఒక్కరికీ అత్యంత ముఖ్యమైన అంశాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. నీటి లభ్యతను బట్టి పంటల ఎంపిక చేసుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు తీసుకుని పంటల సాగు చేపట్టాలని రైతులకు సూచించారు. ప్రత్యామ్నాయ పంటల సాగుతో నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు రైతులకు మెరుగైన ఆదాయం వచ్చేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు, మార్కెట్ సమాచారంఅందించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.రైతులు సంప్రదాయ పంటలపైనే ఆధారపడకుండా జొన్నలు, పెసలు, మినుములు, కంది ఆముదం, ఆయిల్ ఫామ్ వంటి పంటలపై దృష్టి సారించి, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా లాభదాయకమైన పంటలను ఎంచుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. రైతు వేదిక లో ఏర్పాటు చేసిన విత్తన మేళాలను రైతులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రమణారెడ్డి , మున్సిపల్ కమిషనర్,తహసీల్దార్ వ్యవసాయ అధికారులు , సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ది స్వప్న రెడ్డి గారిని పరామర్శించిన

మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

దమ్మపేట

జులై 28 (వుదయం ప్రతినిధి):



సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చికిత్స పొందుతున్న నేపథ్యంలో, ఆయన సతీమణి పెద్ది స్వప్న రెడ్డి ని బూర్గంపహాడ్-అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు పరామర్శించారు.ఈ సందర్భంగా పెద్ది స్వప్న రెడ్డి తో మాట్లాడి, పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ ఆమెకు మనోధైర్యం కల్పించారు. భగవంతుని కృపతో పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని ప్రజాసేవలో మునుపటిలాగే చురుకుగా కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బైటి రాజేష్ , హర్ష, తదితరులు పాల్గొన్నారు..

# నాణ్యమైన విద్య, రుచికరమైన భోజనం

యాదాద్రి భువనగిరి జిల్లా



మంగళవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరును ఎఫ్ఆర్ఎస్ (FRS) విధానం ద్వారా పరిశీలించి, ఉపాధ్యాయులందరూ విధులకు హాజరయ్యారా లేదా అని ఆరా తీశారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.మెనూ ప్రకారం ప్రతిరోజూ విద్యార్థులకు నాణ్యమైన, రుచి కరమైన ఆహారం అందిస్తున్నారా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు . పాఠశాలలో త్రాగునీరు, నీటి సరఫరా సక్రమంగా ఉందా అని అడిగితెలుసుకున్నారు. మరుగుదొడ్లను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. నిరంతర నీటి సరఫరా ఉందా అని , ప్రతిరోజూ పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ తొమ్మిదో తరగతి క్లాస్ రూమ్ కి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్ లో మీరు ఏమి కావాలని అనుకుంటున్నారని, దానికోసం మీరు ఏమి చేయాలని అడిగారు, మంచిగా చదుకొని ఉన్నత స్థాయి కి చేరుకోవాలని సూచించారు. పాఠశాలలో నాణ్యమైన రుచికరమైన భోజనం ఇస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ప్రతిరోజూ క్రీడా తరగతులు నిర్వహిస్తున్నారా అని అడిగి వారికి ఇష్టమైన క్రీడలు ఏంటి అని అడిగితెలుసుకున్నారు. విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.అనంతరం పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్‌ను(ATAL TINKERING LAB) పరిశీలించి , సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ప్రతిరోజూ కంప్యూటర్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారా, ఏయే అంశాలపై శిక్షణ ఇస్తున్నారో ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులకు మెరుగైన అవగాహన కల్పించి, డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించేలా శిక్షణ అందించాలని సూచించారు.పాఠశాలలో మౌలిక వసతులు, మధ్యాహ్న భోజనం మరియు తరగతుల నిర్వహణ మొదలైన అంశాల పై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల వేణుగోపాల్ మరియు సిబ్బంది నాగేశ్వర రావు, కరుణాకర్, రవీందర్, శ్వేత , శ్రీధర్ , లక్ష్మణ్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బీబీనగర్ మండలం గూడూరు గ్రామం



యాదాద్రి భువనగిరి జిల్లా.

గూడూరు గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటి గ్రామ ప్రజలకు మొక్కలు పంచి వన మహోత్సవాన్ని ప్రారంభించిన సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్... ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాన సత్యనారాయణ, పాలకవర్గ సభ్యులు రాముడి కుమార్ రెడ్డి, తరుపునూరి అశ్విని బాలరాజ్ గౌడ్, దంతూరి రాణి శ్రీనివాస్ గౌడ్, కసగోని అరుణ సత్యం గౌడ్, అంకర్ల శ్రీనివాస్, బింగి లావణ్య రమేష్, దొనకొంద శ్రీరాములు,గ్రామ కార్యదర్శి ఎండి నజీర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు దొనకొంద శ్రీనివాస్,గొల్ల కొంద అనిత మహేష్ గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఏఈఓగా మట్టపల్లి మహేష్‌కు అవార్డు

నడిగూడెం,

జూలై 28 (వుదయం)



రైతులకు నాణ్యమైన వ్యవసాయ సేవలు అందిస్తూ, ఆధునిక సాగు విధానాలపై నిరంతరం అవగాహన కల్పిస్తున్న చిమిర్యాల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) మట్టపల్లి మహేష్ జిల్లా స్థాయిలో ఉత్తమ ఏఈఓగా ఎంపికయ్యారు.'రైతు నేస్తం' 100 ఎపిసోడ్ల విజయోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం నడిగూడెం రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆయనకు ఉత్తమ ఏఈఓ పురస్కారం అందజేశారు.

రైతుల్లో అవగాహన పెంపొందించడంలో, లాభదాయక సాగు పద్ధతులను ప్రోత్సహించడంలో ఆయన చేసిన సేవలను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం అందుకోవడం ఆనందంగా ఉందని మట్టపల్లి మహేష్ తెలిపారు. రైతు సేవలో మరింత అంకితభావంతో పనిచేస్తూ, వ్యవసాయాభివృద్ధికి తన వంతు కృషి కొనసాగిస్తానని ఆయన పేర్కొన్నారు.

# ఆరు తడి పంటల సాగుతో రైతులు లాభాలు పొందాలి: కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

కోదాడ, జూలై 28 (వుదయం)



రైతులు ఈ ఏడాది ఆరు తడి పంటల సాగుపై దృష్టిసారించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ సూచించారు. మంగళవారం కోదాడ మండలంలోని అల్వాలపురం రైతు వేదికలో నిర్వహించిన మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

వ్యవసాయంలో శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తూ పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామంలో ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి భూగర్భ జలాల మట్టాన్ని పెంచేందుకు ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో ఆర్డీఓ సూర్యనారాయణ, ఎంపీడీవో ఇస్సాకు హుస్సేన్, తహసీల్దార్ సంతోష్ కిరణ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, కోదాడ మున్సిపల్ చైర్మన్ కుసుమ బాబు, వైస్ చైర్మన్ మల్లేశ్వరి, ఎంపీఓ రాంబాబు, వ్యవసాయ అధికారి రజని, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్సకాని శరబేశ్వరరావు, సర్పంచ్‌లు పాలకి సురేష్, కొత్త గురవయ్య, అల్సకాని భవాని, మందుల నాగయ్య, ధరావత్ బాబ్జి, హాజీ, సత్యనారాయణతో పాటు వివిధ శాఖల అధికారులు, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గూడూరు గ్రామం, బీబీనగర్ మండల్...



* యాదాద్రి భువనగిరి జిల్లా

గూడూరు గ్రామంలో ఇటీవల కాలంలో నిరుపేద కుటుంబమైన కీర్తిశేషులు గొట్టెముక్కుల సుగుణమ్మ అనారోగ్య సమస్యలతో మరణించారు... వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని కోరుకుంటూ... తమ వంతు 5000/ రూపాయల ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి గారు... గూడూరు గ్రామపంచాయతీ పాలకవర్గం 8000/ రూపాయలఆర్థిక సాయాన్ని సుగుణమ్మ కుటుంబ సభ్యులకి అందజేసి మనోధైర్యాన్ని తెలియజేసిన సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్.... ఉప సర్పంచ్ జానా సత్యనారాయణ, పాలకవర్గ సభ్యులు రామిడి కుమార్ రెడ్డి, తూరుపు నూరి అశ్విని బాలరాజ్ గౌడ్, దంతూరి రాణి శ్రీనివాస్ గౌడ్, కసగొని అరుణ సత్యం గౌడ్, అంకర్ల శ్రీనివాస్, దొనకొండ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నాయకుడు ఎస్‌కే నాగులుకు కాంగ్రెస్ నాయకుల నివాళి

కోదాడ, జూలై 28 (వుదయం)



తెలుగుదేశం పార్టీ వీరాభిమాని, పార్టీ నాయకుడు ఎస్‌కే నాగులు (మైక్ నాగులు) మృతిపట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.మంగళవారం ఆయన పార్థివ దేహం వద్దకు వెళ్లిన టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, 28వ వార్డు కౌన్సిలర్ తోట జ్యోతి శ్రీను, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చిత్తలూరి శివయ్య, పట్టణ ఉపాధ్యక్షుడు దాసు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాగులు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నాగులు ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

# రైతునేస్తం 100వ ఎపిసోడ్ విజయవంతం.. శాస్త్రీయ సాగుతో నష్టాలను తగ్గించుకోవాలి: కలెక్టర్ అంకిత్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

జూలై 28 (వుదయం ప్రతినిధి)

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'రైతునేస్తం' కార్యక్రమం మంగళవారం విజయవంతంగా 100వ ఎపిసోడ్‌ను పూర్తి చేసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 2,601 రైతు వేదికల్లో కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయగా, సుమారు మూడు లక్షల మంది రైతులు వర్చువల్‌గా పాల్గొని వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలు, సలహాలను తెలుసుకున్నారు.

100వ ఎపిసోడ్ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సురేంద్రమోహన్, ఐఏఎస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా అనుసరించాల్సిన వ్యవసాయ వ్యూహాలు, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి సంరక్షణ, చీడపీడల సమగ్ర యాజమాన్యం, పోషక నిర్వహణ, ఆధునిక వ్యవసాయ సాంకేతికతలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం పూసగూడెం రైతు వేదికలో జిల్లా కలెక్టర్ అంకిత్ రైతులతో కలిసి కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం రైతులతో మాట్లాడిన కలెక్టర్, వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్న శాస్త్రీయ పద్ధతులను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని సూచించారు. నీటి వినియోగంలో పొదుపు పాటిస్తూ, పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా నష్టాలను తగ్గించుకుని మెరుగైన రైతులను, కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న ఇద్దరు వ్యవసాయ విస్తరణ అధికారులను (ఏఈవోలు) జిల్లా కలెక్టర్ అంకిత్ జ్ఞాపికలతో సత్కరించి అభినందించారు. రైతులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అవలంబించి అధిక దిగుబడులు సాధించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# మంగళవారం గూడూరు గ్రామం బీబీనగర్ మండల్...*



* యాదాద్రి భువనగిరి జిల్లా

గూడూరు గ్రామంలో తడి చెత్త,పొడి చెత్త,నాలుగు రకాల చెత్త వేరు చేయడం,ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడం గురించి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు,మహిళలకు అవగాహన కల్పిస్తున్న సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జాన సత్యనారాయణ,వార్డ్ సభ్యులు రామిడి కుమార్ రెడ్డి, తరుపునూరి అశ్విని బాలరాజ్ గౌడ్, దంతూరి రాణి శ్రీనివాస్ గౌడ్, కసగొని అరుణ సత్యం గౌడ్, అంకర్ల శ్రీనివాస్, బింగి లావణ్య రమేష్, దొనకొండ శ్రీరాములు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు దోనకొండ శ్రీనివాస్, గొలనుకొండ అనిత మహేష్ మహిళా సంఘాల ప్రతినిధులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు...

# సాగునీరు–విద్యుత్ సమస్యలపై అనంతగిరిలో బొల్లం మల్లయ్య యాదవ్ ధర్నా

అనంతగిరి,

జూలై 28(వుదయం)



అనంతగిరి మండల విద్యుత్ సబ్‌స్టేషన్‌ను కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సందర్శించి రైతులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందడం లేదని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించి రైతులతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోదాడ నియోజకవర్గంలోని చెరువులు నిండకపోవడానికి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బాధ్యత వహించాలని ఆరోపించారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ నుంచి విడుదల చేసిన నీటిని కోదాడ చెరువులు నింపకుండా పాలేరు రిజర్వాయర్‌కు తరలించారని, దీనివల్ల స్థానిక రైతులు తీవ్రంగా నష్టపోయారని విమర్శించారు.

ప్రధాన కాలువల్లో పూడిక, తుమ్మ తొలగించి నీరు రైతులకు చేరేలా చర్యలు తీసుకోవడం లేదని, ఉపయోగంలో లేని లిఫ్ట్‌ల పేరుతో సమీక్షలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. కోదాడ రైతులకు జరిగిన అన్యాయంపై మంత్రి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందే వరకు పోరాటం కొనసాగిస్తామని, ప్రభుత్వం స్పందించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని బొల్లం మల్లయ్య యాదవ్ హెచ్చరించారు.

# 10వ తరగతి లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే మట్టా దంపతులు



**సత్తుపల్లి**
**జులై 28 ( వుదయం ప్రతినిధి)**

వేంసూరు మండలం ప్రభుత్వ పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మెమంటోలు మరియు నగదు మొదటి బహుమతి రూ.15వేల116 /మాచినేని దివ్య రెండవ బహుమతి రూ.10వేల 116 / మాన్వీతా,మూడవ బహుమతి విజయ్ లకు రూ.5వేల 116 /లు బొల్లా బేబమ్మ ట్రస్ట్ ద్వారా వారి కుమారుడు బొల్లా రాంబాబు విద్యార్థుల కు స్ఫూర్తి అందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ రాంబాబు సేవ దృక్పథం నియోజక వర్గ స్థాయికి విస్తరింప చేయాలని కోరారు దయానంద్ మాట్లాడుతూ విద్యకు సహకారం ప్రోత్సాహకం అందిస్తున్న ట్రస్ట్ వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో భాగంగా మండల అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి ఎంఈఓ చల్లంచర్ల వెంకటేశ్వరరావు అడసర్లపాడు కందుకూరు, మర్లపాడు జడ్పీఎస్ స్కూల్ హెచ్ఎం లు పాల్గొన్నారుఈ సందర్భంగా కేజీ మల్లెల సర్పంచ్ రజనీ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల భవితకు మా ద్వారా రాంబాబు చేయడం
మట్టా రాగమయి దయానంద్ ద్వారా మాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ చేసిన ఎస్పీ నరసింహ ఐపీఎస్



**ప్రజలకు వేగంగా పోలీసు సేవలు అందించడానికి డోర్ స్టెప్ ఎఫ్ఐఆర్**
**ప్రతి ఒక్కరూ తలా ఒక మొక్క నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం ఎస్ పి నరసింహ**

**మేళ్లచెరువు**
**జులై 28 (వుదయం విలేకరి):**

సూర్యాపేట జిల్లాలో పోలీస్ స్టేషన్ ల వార్షిక తనికిల్లో భాగంగా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ ఈరోజు మేళ్లచెరువు పోలీస్ స్టేషన్ ను వార్షిక తనికి చేశారు. ముందుగా మేళ్లచెరువు లో గల ప్రసిద్ధ శివాలయాన్ని దర్శించి దైవ దర్శనం చేసుకున్నారు, ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న మహాశివరాత్రి జాతరకు పోలీసు చర్యల పరంగా ఒక పటిష్టమైన దీర్ఘకాలిక చర్యలు, రాబోవు మహాశివరాత్రి జాతర కోసం చేయాల్సిన భద్రత ఏర్పాట్ల గురించి ఆలయ సిబ్బందితో చర్చించడం జరిగింది.
అంతరం పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఎస్పీ స్టేషన్ సిబ్బంది, స్థానిక డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సిఐ రామకృష్ణా రెడ్డి, ఎస్ఐ నవీన్ గౌరవ వందనంతో స్వాగతం తెలిపినారు. సిబ్బంది నిర్వహించిన కవాతును, పోలీసు సామాగ్రి ప్రదర్శనను పరిశీలించి సిబ్బంది పనితీరును పరిశీలించి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ ఆవరణంలో పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలసి వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని సామూహికంగా మొక్కలు నాటారు. ఎక్కువగా పరిశ్రమలు ఉన్నందున ఇతర రాష్ట్రాల నుంచి కూలీలు ఇక్కడికి వస్తారని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరి భద్రత రక్షణ పోలీసు ప్రాధాన్యత ఇస్తుందని ప్రమాదాల నివారణలో అనుక్షణం కృషి చేస్తుందని తెలిపారు. పోలీస్ సేవలు & ప్రజా రక్షణ లో డోర్‌స్టెప్ ఎఫ్ఐఆర్ అమలు చేస్తున్నాము, బాధితులు లేదా ఇబ్బందుల్లో ఉన్నవారు 100 లేదా 112 కి ఫోన్ చేసినట్లయితే, పోలీస్ సిబ్బంది నేరుగా వారి ఇంటికే వచ్చి ఫిర్యాదు స్వీకరించి, తక్షణమే విచారణ మరియు చర్యలు తీసుకుంటున్నారు అన్నారు□ నాణ్యమైన దర్యాప్తు చేస్తున్నాము ఇటీవల మేళ్లచెరువు పరిధిలోని ఒక మర్డర్ కేసులో నేరస్తులకు జీవిత ఖైదు శిక్ష పడేలా సమర్థవంతమైన దర్యాప్తు చేయడం జరిగింది. అదే విధంగా బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా నాణ్యమైన దర్యాప్తు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సిఐ రామకృష్ణ రెడ్డి తదితరులు పల్గొన్నారు.

# అంబేద్కర్ అధ్యయన కేంద్రానికి 20 కుర్చీల విరాళం



**మునగాల,**
**జూలై 28 (వుదయం):**

మునగాల మండల పరిధిలోని కలకోవ గ్రామంలోని అంబేద్కర్ అధ్యయన కేంద్రం (లైబ్రరీ) అభివృద్ధికి సామాజిక సేవా దృక్పథంతో ముందుకు వచ్చిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండవ చంద్రయ్య, అరుణ దంపతులు, తమ తల్లి కీర్తిశేషులు మండవ మంగమ్మ గారి స్మారకార్థంగా 20 కుర్చీలను విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం సభ్యుడు గద్దల అశోక్ మాట్లాడుతూ, లైబ్రరీలో చదువుకునే విద్యార్థులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఈ కుర్చీలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. విద్యాభివృద్ధికి, సామాజిక చైతన్యానికి తోడ్పాటుగా మండవ చంద్రయ్య అందించిన ఈ విరాళం ఆదర్శప్రాయమని కొనియాడారు. అనంతరం మండవ చంద్రయ్య మాట్లాడుతూ, సమాజ అభివృద్ధికి విద్యే పునాది అని, యువతకు జ్ఞానాన్ని అందించే కేంద్రాలుగా లైబ్రరీలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యా, సామాజిక సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం కొనసాగిస్తానని పేర్కొన్నారు. అంబేద్కర్ అధ్యయన కేంద్రం సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు మండవ చంద్రయ్య-అరుణ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కుంభజడ పెద్ద వీరస్వామి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పాతకోట్ల నాగరాజు, గ్రామ పెద్దలు పనస అంజయ్య, నాగార్జునపు నరసింహచారి, చెవుల ఎంకన్న, నిమ్మ వెంకటేశ్వర్లు, మండవ లక్ష్మీనారాయణ, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మునగలేటి విఘ్నేష్, చిర్రా అంజయ్య, బచ్చలకూరి రాజేష్, పాతకోట్ల మైసయ్య, మునగలేటి మహేష్, చిర్ర వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ లో నషా ముక్త యావ ఫర్ వికసిత భారత్ ప్రారంభోత్సవ



**జిల్లా యువజన అధికారి గౌతమ్ రెడ్డి**

**నల్గొండ జిల్లా**
**వుదయం వార్త ప్రతినిధి జూలై 28**

నల్గొండ పట్టణ కేంద్రంలో భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ మై భారత్ నల్లగొండ వారి ఆధ్వర్యంలో స్థానిక నల్లగొండ పట్టణంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నల్లగొండలో ఈరోజు నషా ముక్త యావ ఫర్ వికసిత భారత్ ప్రారంభోత్సవ కార్యక్రమం చాలా ఘనంగా జరిగింది. జిల్లా యువజన అధికారి గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో కళాశాలలోని నాలుగు ఎన్ఎస్ఎస్ యూనిట్లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన జిల్లా అదనపు ఎస్పీ రమేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ దూరంగా ఉండాలని సూచించడం జరిగింది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నల్లగొండ జిల్లా శాఖ అధ్యక్షుడు గోలి అమరేందర్ రెడ్డి మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీమారం వెంకటరమణారెడ్డి కళాశాల డాక్టర్ ఎస్ రాజారామ్ ఇతర లెక్చరర్లు ఆఫీసు సిబ్బందినషా ముక్త యువ ఫర్ వికసిత భారత్ ప్రధానాంశంగా వివిధ పోటీలు నిర్వహించారు మ్యూజిక్ పాటలు డాన్స్ స్లోగన్ మేకింగ్ పెయింటింగ్ షార్ట్ ఫిలిం మైమ్ మరియు నాటకాలు అంశాలలో పోటీలు నిర్వహించారు విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ .శ్రీనివాసరాజు , జిల్లా యువజన అధికారి గౌతమ్ రెడ్డి మరియు జిల్లా యువ యువత మరియు ఆటలు అక్బర్ అలీ మరియు ఇతర అతిధులు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది

# మేళ్లచెరువు పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ చేసిన ఎస్పీ నరసింహ

**- ప్రజలకు వేగంగా సేవలకు డోర్ స్టెప్ ఎఫ్ఐఆర్**

**సూర్యాపేట జిల్లా,**
**జులై 28 : వుదయం ప్రతినిధి***




సూర్యాపేట జిల్లాలో పోలీస్ స్టేషన్ల వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ సోమవారం మేళ్లచెరువు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు.ముందుగా మేళ్లచెరువులోని ప్రసిద్ధ శివాలయాన్ని దర్శించిన ఎస్పీ, రాబోయే మహాశివరాత్రి జాతర కోసం చేయాల్సిన భద్రతా ఏర్పాట్లపై ఆలయ సిబ్బందితో చర్చించారు.డోర్ స్టెప్ ఎఫ్ఐఆర్ ఇంటికే పోలీసు"ప్రజలకు వేగంగా పోలీసు సేవలు అందించడానికి డోర్ స్టెప్ ఎఫ్ఐఆర్ విధానాన్ని అమలు చేస్తున్నాం. బాధితులు 100 లేదా 112కు ఫోన్ చేస్తే పోలీస్ సిబ్బంది నేరుగా వారి ఇంటికే వెళ్లి ఫిర్యాదు స్వీకరించి తక్షణ చర్యలు తీసుకుంటారు" అని ఎస్పీ తెలిపారు. ఇటీవల మేళ్లచెరువు పరిధిలోని ఒక హత్య కేసులో సమర్థవంతమైన దర్యాప్తుతో నేరస్తులకు జీవిత ఖైదు పడేలా చేశామని పేర్కొన్నారు.సరిహద్దులో నిఘా కట్టుదిట్టం"సరిహద్దు ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేస్తున్నాం. పారిశ్రామిక ప్రాంతం, అంతర్రాష్ట్ర సరిహద్దు కావడంతో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వారిపై నిఘా, నిరంతర తనిఖీలు పెంచాం" అన్నారు.ప్రజల భద్రత కోసం రాత్రింబవళ్లు పెట్రోలింగ్ నిర్వహిస్తూ గస్తీ ఏర్పాటు చేసినట్లు వివరించారు. మహిళలు, బాలబాలికలు, వెనుకబడిన వర్గాల భద్రతకు ప్రత్యేక కార్యాచరణ ఉండాలని సూచించారు.వనమహోత్సవం విద్యార్థులతో మొక్కలుపోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి వనమహోత్సవంలో పాల్గొని సామూహికంగా మొక్కలు నాటారు."ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తక్కువ కురిసే అవకాశం ఉంది. వాతావరణ సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూ చెట్లు, అడవులు పెంచాలి. విద్యార్థులు, యువత సామాజిక కార్యక్రమాల్లో ముందుండాలి" అని ఎస్పీ పిలుపునిచ్చారు.
స్టేషన్ పనితీరు సమీక్షస్టేషన్‌కు చేరుకున్న ఎస్పీకి డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ నవీన్ గౌరవ వందనం తెలిపారు. సిబ్బంది కవాతు, పోలీసు సామాగ్రి ప్రదర్శనను పరిశీలించారు. కేసులు, ప్రజా ఫిర్యాదులు పెండింగ్ లేకుండా పరిష్కరించాలని, గత 3 సంవత్సరాల నేరాల రేటుపై సమీక్షించి నేరాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. పాల్గొన్నవారుఈ కార్యక్రమంలో డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ మగ్దూం అలీ, స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ రాంబాబు, స్టోర్ ఆర్ఎస్ఐ అశోక్, ఎస్పీ సీసీ సందీప్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చర్లలో మండల స్థాయి సమీక్ష సమావేశం



**20 కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ**

**చర్ల, జూలై 28:**
**(వుదయం ప్రతినిధి)**

చర్ల మండల రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశంలో భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు పాల్గొని వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశానికి ఏడీఏ సుధాకర్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎంపీపీలు ఉన్న సమయంలో ప్రతి 40 రోజులకు ఒకసారి సర్వసభ్య సమావేశాలు నిర్వహించేవారని, ప్రస్తుతం పదవీకాలం ముగియడంతో అవి నిలిచిపోయాయని తెలిపారు. ఇకపై ప్రతి మండలంలో ఇలాంటి సమీక్ష సమావేశాలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా సంబంధిత శాఖల అధికారులు అందుబాటులో ఉండి వెంటనే స్పందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలివైద్యశాఖ అధికారులు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అత్యవసర మందుల కొరత లేకుండా చూడాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజలు మిషన్ భగీరథ నీటినే వినియోగించాలని, తాగునీటిని తప్పనిసరిగా కాచి చల్లార్చి తాగాలని సూచించారు. అలాగే 14 సంవత్సరాల బాలికలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) నివారణ వ్యాక్సిన్‌పై తల్లిదండ్రులకు సరైన అవగాహన కల్పించి, వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యశాఖ అధికారులకు సూచించారు.షేన్ కార్డులు - కళ్యాణలక్ష్మితహసీల్దార్ పౌరసరఫరాల శాఖకు సంబంధించిన అంశాలు, రేషన్ కార్డుల పురోగతిపై వివరాలు వెల్లడించారు. సమావేశంలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కొత్త రేషన్ కార్డుల మంజూరు, కుటుంబ సభ్యుల పేర్ల చేర్పు (యాడింగ్) ప్రక్రియలపై కూడా అధికారులు వివరించారు. ఎల్‌నినో ప్రభావంతో రైతులు అప్రమత్తంగా ఉండాలినీటిపారుదల శాఖ డీఈ తిరుపతి మాట్లాడుతూ తాలిపేరు ప్రాజెక్టు నుంచి 1706 2026న ఎమ్మెల్యే చేతుల మీదుగా సాగునీటి విడుదల జరిగిందని గుర్తు చేశారు. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.నీటిని పొదుపుగా వినియోగించాలని, వ్యవసాయశాఖ అధికారులు సూచించే పంటలనే సాగు చేయాలని ఎమ్మెల్యే రైతులకు విజ్ఞప్తి చేశారు. తాలిపేరు డ్యాం నిర్మాణం జరిగినప్పటి నుంచి ఇలాంటి క్లిష్ట పరిస్థితులు ఎప్పుడూ చూడలేదని తెలిపారు. భవిష్యత్తులో వర్షాలు లేకపోతే సాగునీటి సరఫరా కష్టతరమవుతుందని నీటిపారుదల శాఖ అధికారులు వివరించారు. ఈ సమావేశంలో ఎడిఏ సుధాకర్ మాట్లాడుతూ కొందరు ఎరువుల వ్యాపారులు నానో యూరియా తీసుకుంటేనే మిగతా ఎరువులు ఇస్తామని లింకు పెడుతున్నారనే విషయం తమ దృష్టికి వచ్చిందని, ఇలాంటి మతలబులు పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేస్తే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
భూగర్భ జలాల సంరక్షణకు సమిష్టి కృషి అవసరంఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాలు కూడా తగ్గే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నీటి వనరులను కాపాడాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. చర్ల మండలంలో మొత్తం 123 చెరువులు ఉన్నాయని, అందుబాటులో ఉన్న ట్యాంకులను సాధ్యమైనంత వరకు నింపేందుకు చర్యలు తీసుకోవాలని డీఈ తిరుపతి తెలిపారు.ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు,సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మధిర అభివృద్ధికి మరో కీలక అడుగు.



**రైల్వే అండర్‌పాస్ నిర్మాణానికి స్థల పరిశీలన.**
**38.1 కోట్లతో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి వేగం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ప్రజాప్రతినిధులు, అభివృద్ధి కమిటీ కృతజ్ఞతలు**

**మధిర,**
**జూలై 28, వుదయం ప్రతినిధి:**

మధిర మున్సిపాలిటీ పరిధిలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్న రైల్వే అండర్ బ్రిడ్జి పనులకు సంబంధించి సోమవారం స్థల పరిశీలన చేపట్టారు. మధిర డెవలప్మెంట్ కమిటీ సభ్యులు, మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆర్ అండ్ బి అధికారులు సంయుక్తంగా ప్రతిపాదిత నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించి పనుల పురోగతిపై చర్చించారు.రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి మొత్తం 38.1 కోట్ల నిధులను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేయడం పట్ల డెవలప్మెంట్ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే మధిర పట్టణంలో రాకపోకలు మరింత సులభతరం కావడంతో పాటు ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.ఈ స్థల పరిశీలనలో ఆర్ అండ్ బి డీఈ శంకరరావు, జె ఇ రాంబాబు మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత, మున్సిపల్ వైస్ చైర్మన్ కోనా ద ని కు మా ర్ , డె వ ల ప్మెం ట్ కమిటీ సభ్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మిర్యాల వెంకట రమణ గుప్తా,రంగా శ్రీనివాసరావు, బెజవాడ రవిబాబు, తన్నీరు రామకృష్ణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయ్ కుమార్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలపుల వెంకటేశ్వర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పట్టణ,మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నషా ముక్త్ యువ – వికసిత్ భారత్‌పై జిల్లా స్థాయి పోటీలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
**జూలై 28 (వుదయం ప్రతినిధి)**




భారత ప్రభుత్వం ఆదేశాల మేరకు మేరా యువ భారత్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో "నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్" అనే అంశంపై జిల్లా స్థాయి పోటీలు ఈ నెల 31వ తేదీన ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్, కొత్తగూడెంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ పోటీలలో 15 నుంచి 29 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతీ యువకులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. కవితా రచన, పెయింటింగ్, స్లోగన్ రైటింగ్, ఉపన్యాస పోటీలు, గ్రూప్ డాన్స్, గ్రూప్ సాంగ్, షార్ట్ ఫిలిం లేదా రీల్, స్కిట్ తదితర మొత్తం ఎనిమిది విభాగాల్లో పోటీలు నిర్వహించబడతాయని తెలిపారు.జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన విజేతలకు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించనున్నట్లు వెల్లడించారు.
ఆసక్తి గల యువతీ యువకులు ఈ నెల 31న ఉదయం 9:45 గంటలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్, కొత్తగూడెంలో నేరుగా హాజరై పోటీల్లో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

# విబి జీరాంజీ ఉద్యోగుల సమస్యల



**పై అధికారులకు నోటీసులు అందజేసిన జేఏసీ నాయకులు**

**సత్తుపల్లి**
**జూలై 28 ( వుదయం ప్రతినిధి )**

తెలంగాణ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి జాయింట్ యాక్షన్ కమిటీ విబి జీ రాం జీ ( ఉపాధి హామీ )లో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు మంగళవారం ఖమ్మం జిల్లా డిఆర్డిఓ శ్రీరామ్ కు సమ్మె నోటీసు అందజేశారు. అదేవిధంగా జిల్లాలో నీ మండలాల్లో మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు ఉద్యోగుల డిమాండ్లకు సంబంధించిన నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా వేంసూర్ ఎంపీడీవో కావ్యకు విబి జిరాంజీ ఉద్యోగులు సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో విజయ్
ఎండి జలీల్ ఖాన్ సంగయ్య రజిని వీరబాబు దేవమణి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద నాయకుడికి కొండంత అండ!




**• రూ. 2.75 లక్షల ఎల్‌వోసీ అందజేత**
**• కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పిన కాంగ్రెస్ నేతలు**

***మునుగోడు,**
**జూలై 28 (వుదయం):**

ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మునుగోడు మండలం కోతులారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు జాజుల ముత్యాలుకి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కొండంత అండగా నిలిచారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ముత్యాలు ప్రస్తుతం హైదరాబాద్‌లోని నిమ్స్ (NIMS) ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అత్యవసర శస్త్రచికిత్స నిమిత్తం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని ప్రభుత్వం నుంచి *రూ.2.75 లక్షల విలువైన ఎల్‌వోసీ (Letter of Credit)* మంజూరు చేయించారు. ఈ ఎల్‌వోసీ పత్రాన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు వట్టికోటి శేఖర్, కోతులారం సర్పంచ్ జాల జంగయ్య (జగన్)లు మంగళవారం నిమ్స్ ఆస్పత్రిలో ముత్యాలుకు నేరుగా అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. బాధితుడి కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ... మెరుగైన వైద్యం అందేలా చూస్తామని, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఎల్లప్పుడూ అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**సర్పంచ్ తగుళ్ల కొండలు యాదవ్.**

**వెల్దండ**
**జూలై 28 (వు దయం)**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ తగుళ్ల కొండల్ యాదవ్ అన్నారు, ఇటీవల మరణించిన *బోయిన్పల్లి అల్లాజీ గౌడ్ నేషనల్ ఫ్యామిలీ బెన్ఫిట్ స్కీమ్ ద్వారా కుటుంబంలో ప్రధాన ఆదాయం అనరుగా ఉన్న వ్యక్తి మరణించినప్పుడు నిరుపేద కుటుంబాలకు *రూ.20,000/ నేరుగా భార్య అకౌంట్లోనే జమ చేయడం జరిగింది.
ఇట్టి పథకాన్ని పోతేపల్లి గ్రామ ప్రజలు అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు
ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు యువ నాయకులు బోయిన్పల్లి సాయన్నగౌడ్, ముంతమల్లేష్‌యాదవ్, ఉడుత శివ యాదవ్,మార్కండేయుడు, ఎగిరిశెట్టి శివకుమార్, ఉడుత బాలు యాదవ్,అంజి యాదవ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# నేటి గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహిద్దాం....




వేద పండితులు మహర్షి శాస్త్రుల వామన శర్మ...

వుదయం న్యూస్
శివ్వంపేట జులై 28....

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ గురు పీఠం లో నేడు గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించుటకు గురు పీఠం చైర్మన్ శివకుమార్ గౌడ్ ప్రత్యేక ఏర్పాటు చేయడం జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు విచ్చేసి నేడు బుధవారం రోజు నిర్వహించే గురు పౌర్ణమి వేడుకల్లో భాగంగా శ్రీ దత్తాత్రేయ మహాస్వామికి షిరిడి సాయిబాబా దేవత మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించబడును. భక్తులు సకాలంలో విచ్చేసి దేవతామూర్తుల పూజలో పాల్గొని దేవతల కృపకు పాత్రులు కాగలరని వారు పిలుపునిచ్చారు. అనంతరం గురు పౌర్ణమి విశిష్టత గురించి వేద పండితులు మహర్షి గురువులు శాస్త్రుల వామన శర్మ చక్కగా వివరించారు వారి మాటల్లో విందాం.గురు పౌర్ణమి భారతీయ సంస్కృతిలో గురువును స్మరించి, ఆయనకు కృతజ్ఞతలు తెలిపే పవిత్రమైన రోజు. ఈ రోజున మహర్షి వేదవ్యాసుల జన్మదినాన్ని వ్యాస పౌర్ణమిగా కూడా జరుపుకుంటారు. వేదాలు, పురాణాలు, మహాభారతం వంటి అమూల్యమైన గ్రంథాలను ప్రపంచానికి అందించిన వ్యాస మహర్షికి ఈ రోజు అంకితం. గురు పౌర్ణమి రోజున చేయవలసినవి గురువుకు నమస్కరించి ఆశీర్వాదం పొందాలి. శ్రీ గురు చరిత్ర, గురు గీత లేదా భగవద్గీత పారాయణం చేయాలి. "ఓం గురవే నమః" లేదా గురు మంత్రాన్ని జపించాలి. గురువులకు వస్త్రం, పండ్లు, దక్షిణ, పుష్పాలు సమర్పించాలి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఆధ్యాత్మిక గురువులను గౌరవించాలి. అన్నదానం లేదా అవసరమైన వారికి దానం చేయడం అత్యంత పుణ్యప్రదం. గురు పౌర్ణమి ఫలితాలుగురు కటాక్షం, జ్ఞానం, వివేకం పెరుగుతాయి. విద్య, ఉద్యోగం, ఆధ్యాత్మిక సాధనలో పురోగతి కలుగుతుంది.జీవితంలో ఉన్న అజ్ఞానం తొలగి, సద్బుద్ధి కలుగుతుంది. కుటుంబంలో శాంతి, ఐశ్వర్యం, సుఖసంతోషాలు వృద్ధి చెందుతాయి. వారు వివరించారు.

# జలసిరి కార్యక్రమం పై అవగాహన కల్పించిన సర్పంచ్ శ్రీనివాస్




నారాయణపేట
జూలై 28 (వుదయం ప్రతినిధి)

నారాయణపేట్ జిల్లా దామర్‌గిద్ద మండలం బాపన్‌పల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో గ్రామ సర్పంచ్ గవి నోళ్ల శ్రీనివాస్ పాల్గొని గ్రామస్థులకు జలసిరిపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జల సిరి కార్యక్రమంలో భాగంగా వి బి జి రాంజీ పథకం కింద గ్రామంలో ఇంకుడు గుంతలు, ఊటకుంటలు, బోర్ రీఛార్జ్ గుంతల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. వర్షపు నీటిని భూగర్భ జలాల్లోకి ఇంకించి నీటి నిల్వలను పెంచడం, భూగర్భ జలమట్టాన్ని మెరుగుపరచడం ఈ కార్య క్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రతి గ్రామస్థ డు ఈ కార్యక్రమాన్ని సద్వి నియోగం చేసుకుని నీటి సం ర క్ష ణ లో భా గ స్వా ము లు కావాలని సర్పంచ్ గవి నోళ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంజప్ప, వార్డు సభ్యులు ఉదయ్ కుమార్, అంజప్ప, శివకుమార్, పంచాయతీ కార్యదర్శి బిందు రాణి, నాయకులు ఆచరప్ప, ప్రవీణ్‌తో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మద్యానికి బానిసై రైతు ఆత్మహత్య



* భార్యతో గొడవ అనంతరం పురుగుల మందు సేవనం.. చికిత్స పొందుతూ మృతి

దౌల్తాబాద్,
జూలై 29 (వుదయం):

రాయపోల్ మండలం లింగారెడ్డిపల్లి గ్రామంలో ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న విషాద సంఘటన మంగళవారం చోటుచేసుకుంది.రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కుసంబి సంతోష్ (42) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవాడు. ఇటీవల మద్యానికి బానిస కావడంతో గ్రామంలోని పలువురి వద్ద అప్పులు చేశాడు. ఈ విషయమై భార్య అనిత సోమవారం మందలించడంతో భార్యాభర్తల మధ్య వాగ్వాదం జరిగింది.దీంతో మనస్తాపానికి గురైన సంతోష్ ఇంటి నుంచి వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి పురుగుల మందు తాగాడు. గమనించిన స్థానికులు వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా, వారు గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతుడి భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాయపోల్ ఎస్ఐ కె. మానస తెలిపారు.

# ప్రజాస్వామ్యానికి ఓటు వజ్రాయుధం కే రతంగ్ రెడ్డి




నారాయణపేట టౌన్
జూలై 28 (వుదయం ప్రతినిధి)

ప్రజాస్వామ్యానికి ఓటు వజ్రాయుధం అని ప్రతి ఒక్కరు ఎస్ ఐ ఆర్ లో పాల్గొని ఓటును సురక్షితం చేసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రతంగ్ పాండురెడ్డి అన్నారు.ఎస్ ఐ ఆర్ మండల ప్రవాస యోజన లో బాగంగా బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు కె రతంగ్ పాండ్ రెడి నారాయణపేట మండలంలోని కొల్లంపల్లి గ్రామంలో సోమవారం రాత్రి అక్కడే బసచేసి ఎస్ ఐ ఆర్ నుపరిశీలించారు.మంగళవారం ఉదయం జాజాపూ ర్, బైరాంకొండ గ్రామాల్లో పర్యటించి బూత్ ల వారిగా ఎస్ ఐ ఆర్ ను అడిగి తెలుసుకున్నారు. పలు బూత్ లలో వందశా తం పూర్తి కావడంతో బి ఎల్ ఓ లను అభినందించి సన్మానించారు.మిగిలిన వారితో త్వరగా గడువు లోపు పూర్తి చేయించాలని అందుకు బిజెపి బి ఎల్ ఓ లు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు జ్యోతి సాయిబన్న , సీనియర్ నాయకులు వెంకట్ రాము లు,చంద్రశేఖర్,మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షు డు రామకృష్ణ గౌడ్,మాజీ ఎంపీటీసీ ప్రభాకర్, నాయ కులు విఠల్ రావు ,గోవిం దు, శ్రీనివాసులు,రాము, బద్రి, తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం కోసం భూమిని అప్పగిస్తామన్న బందారం శ్రీకృష్ణ కురుమ, యాదవ సంఘం



: కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

వుదయం న్యూస్
కొండపాక ప్రతినిధి జూలై 28

కొండపాక మండల కేంద్రంలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మించడానికి మార్చి 22న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ గా శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే, దీనిలో భాగంగా స్కూల్ నిర్మించడానికి గాను సరైన భూమి కోసం సర్వే చేయగా అందులోని కొంత భూమి రాళ్లు, రప్పలు,కొండలు ఉన్నాయని,ఈ ప్రదేశం స్కూల్ నిర్మాణానికి అనువుగా ఉండదుఅనే సాకుతో పాటు ఇతర మండలాల నాయకులు ఈ స్కూలు ను తరలించకపోయి వారి మండలంలో నిర్మించుకోవాలని గట్టిగా ప్రయత్నిస్తున్నట్టు గ్రహించిన కొండపాక మండల అఖిలపక్ష నాయకులు, విద్యావంతులు, విద్యార్థుల తల్లిదండ్రులు అందరు కలిసి గత 15 రోజులుగా ధర్నాలు, రాస్తారోఖో లు చేస్తూ అధికారులకు వినతి పత్రాలు అందజేయడం లాంటి కార్యక్రమాలు చేస్తూనే ఉన్నారు. ఈ సందర్భంలో స్కూలు ఇతర మండలానికి తరలిపోతే మన మండల విద్యాభివృద్ధి కుం టు ప డు తుం ద ని , మం డ ల పరిధిలోని బందారం గ్రామ కురుమ, యాదవ సంఘాలకు చెందిన సర్వేనెంబర్ 613లో ఉన్న 40 ఎకరాల భూమిని స్వచ్ఛందంగా ఇవ్వడానికి ముందుకు వచ్చారు బందరం గ్రామ శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యులు. బంధారం,కొనయిపల్లి దారిలో ఉన్న ఆంజనేయ స్వామి గుడి పరిసరాప్రాంతాల్లో ఉన్న ఈ భూమిలో స్కూల్ నిర్మిస్తే గ్రామం తో పాటు కొండపాక మండల వ్యాప్తంగా అభివృద్ధి చెందుతుందని మంగళవారం రోజు కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. అట్టి భూమిని సర్వే చేయించి అణువుగా ఉన్నచో ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తానని కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్టు వారు తెలిపారు

# షాకత్పల్లి గ్రామంలో జలసిరి కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక గ్రామ సభ



మెదక్ జిల్లా వుదయం

నిజాంపేట మండలం షాకత్పల్లి గ్రామంలో విబిజిరామ్ జి పథకంలో భాగంగా జల సిరి కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ మడావత్ సునీత సమక్షంలో గ్రామ సభ నిర్వహించి గ్రామంలో ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, పంట పొలాల్లో పంట కుంట, ఊరికి ఊట కుంట,కమ్యూనిటీ సోక్ పిట్, బోర్ వెల్ రీచార్జ్ తదితర పనులపై ప్రొజెక్టర్ సహాయం తో అవగాహన కల్పించి ఇట్టి పనులు చేపట్టడం వలన భూగర్భ జలాలు పెరుగుతాయని అలాగే కూలీలకు ఉపాధి లభిస్తుందని తద్వారా ఎల్ నినో వాతావరణ మార్పులను కూడా తట్టు కోవచ్చని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి జితేందర్, ఆశ వర్కర్ సునీత, వార్డు మెంబెర్స్,గ్రామ స్థాయి అధికారులు మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేటలో మండల స్థాయి సమీక్ష సమావేశం..



మెదక్ జిల్లా వుదయం

నిజాంపేట మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో రాజిరెడ్డి అధ్యక్షతన మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల స్పెషల్ అధికారి దేవ్‌కుమార్ హాజరై,రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్నటువంటి పథకాలపై సమావేశంలో వివరించారు.ఈ సమావేశానికి వీబీజిగ్రామ్ జీ,విద్యుత్, వెటర్నరీ, మిషన్ భగీరథ, ఇరిగేషన్,ఆర్టీసీ, ఐసిడిసి, ఫారెస్ట్,వైద్యశాఖ, తోపాటు వివిధ శాఖల అధికారులు హాజరై వారి శాఖలకు సంబంధించి వివరాలను అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా దేవ్ కుమార్ మాట్లాడుతూ ఎలిలినో ప్రభావం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యగా రైతులు వరి పంటలకు మొగ్గు చూపకుండా ప్రత్యామ్నాయ పంటలకు మొగ్గు చూపేలా ప్రతి ఒక్కరూ సహకరించేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం జలసిరి ద్వారా నీటిని పొదుపు చేసే కార్యక్రమం రూపొందించింది కావున ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేలా చూడాలని సమావేశంలో సర్పంచులకు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రజినీకాంత్ రెడ్డి, వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి, మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి, మణికంఠ గౌడ్, ఏపీఎం అశోక్,డాక్టర్ సాయి కృష్ణ, విద్యుత్ ఏఈ గణేష్, సర్పంచుల పోరం అధ్యక్షులు భాను ప్రకాష్ రెడ్డి,సర్పంచులు బొమ్మన మల్లేశం,నరేందర్,సరిత, శైలజ, సునీత,సుశీల,ప్రవీణ్, బాబు నాయక్,మంజుల, బత్తుల స్వప్న, వివిధ గ్రామాల కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ ఎరువులు అమ్మిన వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలి



ప్రైవేట్ పాఠశాలలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి : బిఎస్పీ డిమాండ్

బిజినపల్లి,
జులై 28 (వుదయం ప్రతినిధి) :

నకిలీ ఎరువులు అమ్మి రైతులను మోసగించిన వ్యక్తులపై 2018 చట్టం ప్రకారం పీడీ యాక్ట్ నమోదు చేయాలని బహుజన సమాజ్ పార్టీ బీఎస్పీడిమాండ్ చేసింది. మంగళవారం బిజినపల్లి మండల కేంద్రంలోని బాబాసాహెబ్ డా.బి. ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద బిఎస్పీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పానుగంటి రాంచందర్, బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పృథ్వీరాజ్ మాట్లాడారు.నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2018వ సంవత్సరంలో నకిలీ ఎరువులు అమ్మిన వ్యక్తులపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని చట్టం తెచ్చిందని గుర్తు చేశారు. ఈ చట్టం ప్రకారం బిజినపల్లి మండల కేంద్రంలో నకిలీ ఎరువులు అమ్మి రైతులను మోసగించిన వ్యక్తులపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు.పరారీలో ఉన్న ప్రధాన సూత్రదారులైన సంతోష్ రెడ్డి, జగదీష్‌లను త్వరగా పట్టుకోవాలని కోరారు. కఠిన చర్యలు తీసుకోకపోతే మరొకరు ఇలానే రైతులను మోసగించే దుస్థితి వస్తుందని పేర్కొన్నారు. నకిలీ ఎరువులు అమ్మిన వ్యక్తులకు సొంత షాప్‌లు ఉంటే, ఆ షాప్‌లను కూడా సీజ్ చేయాలని అన్నారు.గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఆల్ సెయింట్స్ స్కూల్ గురించి వస్తున్న వార్తలపై స్కూల్‌కు వెళ్లి విచారణ చేపట్టామని తెలిపారు. విద్యార్థులకు క్వాలిఫైడ్ టీచర్స్‌తో బోధన చేయించాలని, ఆ టీచర్స్‌కు టెట్పరీక్ష ఉత్తీర్ణతతో పాటు డైట్, బీఈడీ ర్హత కలిగి ఉండాలని అన్నారు. ల్లాలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలపై జిల్లా, మండల విద్యాశాఖాధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఈ సి మెంబర్ రాములు, అసెంబ్లీ అధ్యక్షులు పరుశరామ్, ప్రధాన కార్యదర్శి భాస్కర్, నాయకులు శ్రీ హర్ష ముదిరాజ్, జన్ను ఆంజనేయులు, రాములు, బి ఎస్ ఫ్

జిల్లా అధ్యక్షులు మద్దెలబండ సాయిబాబా, రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్‌కు ప్రతిష్టాత్మక అవార్డు

కంది: వుదయం

ఐఐటీ హైదరాబాద్ మెకానికల్ అండ్ ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నిషాంత్ నీనా సక్సేనా ప్రతిష్టాత్మక ఎక్సలెన్స్ ఇన్ టెక్నాలజీ అవార్డుకు ఎంపికయ్యారు. ఐఐటీ ఖరగ్‌పూర్ ప్లాటినం జూబ్లీ వేడుకల్లో ఈ పురస్కారాన్ని ప్రకటించారు. సాంకేతిక ఆవిష్కరణలు, వాటిని వాణిజ్యపరంగా విజయవంతంగా అభివృద్ధి చేయడంలో చూపిన ప్రతిభకు గుర్తింపుగా ఈ అవార్డును అందజేస్తారు. డాక్టర్ నిషాంత్ నీనా సక్సేనా ఎంపిక కావడం ఐఐటీ హైదరాబాద్‌కు, సంగారెడ్డి జిల్లాకు గర్వకారణమని పలువురు అభినందనలు తెలిపారు.

# నిరుద్యోగ కళాకారులకు ఐడి కార్డులు సాంస్కృతిక కార్యక్రమాల్లో అవకాశాలు కల్పించాలి




- సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఎర్రవల్లి శ్రీనివాస్

వుదయం,
సిద్దిపేట అర్బన్ (జూలై 28)

నిరుద్యోగ కళాకారులకు భాషా సాంస్కృతిక శాఖ ద్వారా ఐడి కార్డులు జారీ చేయడంతో పాటు, వచ్చే నెల 22న నిర్వహించనున్న జానపద కళాకారుల దినోత్సవం సందర్భంగా జిల్లా దేవస్థానాల్లో జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో స్థానిక కళాకారులకు అవకాశాలు కల్పించాలని ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం డిమాండ్ చేసింది.రాష్ట్ర కమిటీ చైర్మన్ అన్వోజు వెంకటేశం,రాష్ట్ర అధ్యక్షులు దరువు అంజన్నపిలుపు మేరకు, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఎర్రవల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కళాకారులు జిల్లా డిపిఆర్వోను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లాలోని నిరుద్యోగ జానపద కళాకారులను గుర్తించి భాషా సాంస్కృతిక శాఖ ద్వారా ఐడి కార్డులు అందజేయాలని, ఆగస్టు 22న జరిగే జానపద కళాకారుల దినోత్సవం సందర్భంగా దేవస్థానాలు, ప్రభుత్వ కార్యక్రమాల్లో స్థానిక కళాకారులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పిన్నింటి దాసు, రాష్ట్ర కమిటీ సభ్యులు పుల్లూరు శ్రీనివాస్, పిల్లిట్ల బుజంగం, జిల్లా గౌరవ అధ్యక్షుడు శ్యాంసుందర్, ఉపాధ్యక్షులు తునికి రాజు, పాకాల భూపతి, ప్రధాన కార్యదర్శి చిన్నగుండవెల్లి పరమేష్, ప్రచార కార్యదర్శి రాజు చిన్నగుండవెల్లి, సంయుక్త కార్యదర్శులు ధనరేఖ, బొల్లం రాజేష్, కోశాధికారి రాజు కందకట్ల, సలహాదారులు పిల్లిట్ల శశిధర్, ఇనుప సురేష్, కమిటీ సభ్యులు ఐరేని రేణుక, బోడ భాగ్య, సూర్యావంశీ విధుమౌళి, బిక్షపతి తదితర నిరుద్యోగ కళాకారులు పాల్గొన్నారు.

# గుడిపల్లి–గౌరిదేవిపల్లి మత్స్యకారులపై దాడిని ఖండించిన ముదిరాజ్ నాయకులు



బాధితులకు న్యాయం చేయాలి : బిజినపల్లిలో నిరసన

బిజినపల్లి,
జులై 28 (వుదయం ప్రతినిధి) :

గుడిపల్లి-గౌరిదేవిపల్లి మత్స్యకారులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ముదిరాజ్ నాయకులు అన్నారు. మంగళవారం బిజినపల్లి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏ విభేదాలున్నా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని హింసకు పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు. గాయపడిన వారికి త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు.ఈ ఘటనపై సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా, సమగ్రంగా దర్యాప్తు చేసి, చట్టప్రకారం బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితులకు అవసరమైన రక్షణ, వైద్యం మరియు న్యాయం అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.మత్స్యకారుల జీవనోపాధి, వారి హక్కులు, వారి గౌరవం కాపాడటం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల భద్రతకు భంగం కలిగించే సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మన నిరసన శాంతియుతమైనది, ప్రజాస్వామ్యబద్ధమైనది. బాధితులకు న్యాయం జరిగే వరకు మన గొంతును వినిపిస్తామని నాయకులు స్పష్టం చేశారు."బాధితులకు న్యాయం జరగాలి! హింసకు తావులేదు!" అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో తుమ్మల అలోజి చిరంజీవి, కేశవులు, పర్వతాలు తదితర ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి ఏకమైన అఖిలపక్ష నాయకులు



- ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ నిర్మాణం చేయాలని మిరుదొడ్డిలో డిమాండ్

వుదయం,
మిరుదొడ్డి( జూలై 28)

సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల అభివృద్ధి విషయంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు మంగళవారం ఏకమయ్యారు. మండల అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నూతన మండలాల ఏర్పాటు తర్వాత మిరుదొడ్డి మండలం అభివృద్ధిలో మరింత వెనుకబడిందని తెలిపారు. మండలంలోని 10 గ్రామపంచాయతీలతో తగిన అభివృద్ధి జరగడం లేదని పేర్కొన్నారు. ఇటీవల ప్రభుత్వం 200 కోట్లు మంజూరు చేసిన ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ మిరుదొడ్డి మండలంలో నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దుబ్బాక, తొగుట, అక్బర్‌పేటభూంపల్లి మండలాల్లో కాకుండా మిరుదొడ్డి మండలంలోనే ఈ పాఠశాలను నిర్మాణం చేయాలని కోరారు. కాసులాబాద్, లక్ష్మీనగర్, మిరుదొడ్డి గ్రామాల్లో ప్రభుత్వ అభివృద్ధి పనులకు స్థలాలను త్వరగా కేటాయించాలని తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి విన్నవించారు. అభివృద్ధి పనులకు స్థలం కేటాయింపులో అధికారులకు అఖిలపక్ష నాయకులు సహకరిస్తామని వెల్లడించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మిరుదొడ్డి మండల అభివృద్ధికి భాగస్వాములు కావాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు అంజిరెడ్డి, రాజిరెడ్డి, కమలాకర్ రెడ్డి, దేవరాజు, రాజు, బాబు రెడ్డి, బాపురెడ్డి, సుకూరి లింగం, భూపాల్ గౌడ్, సత్యనారాయణ, యాదగిరి, కనకరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛా వాయువుల్లో ఆర్టీసీ కార్మికులు!




**యూనియన్ల రద్దుతో అనుభవించిన నరకయాతనకు ముగింపు**
**హక్కుల సాధన దిశగా తొలి అడుగు..**
**ఆగస్టు ఎన్నికలే లక్ష్యంగా సమరశంఖం**

గద్వాల,
జులై 28 (వుదయం బ్యూరో)

ఆర్టీసీ కార్మికులపై ఏడేళ్లుగా సాగిన అణచివేత, నిర్బంధ కాండకు నిరంతర ఐక్య పోరాటాలతో చెక్ పడిందని, యూనియన్ ఎన్నికల పునరుద్ధరణ కార్మిక లోక సాధించిన చారిత్రాత్మక విజయమని తెలంగాణ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ (EU) ఉద్ఘాటించింది. కార్మికుల బతుకుల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం సత్వరమే పీఆర్సీ, విలీన ప్రక్రియపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేసింది.మంగళవారం గద్వాల డిపో ప్రాంగణంలో పరమేశ్వరయ్య అధ్యక్షతన నిర్వహించిన భారీ 'గేట్ మీటింగ్', కార్మికుల బహిరంగ సభ సమరశీల వాతావరణంలో సాగింది. ఈ సభకు రాష్ట్రస్థాయి ముఖ్య నాయకులు హాజరై కార్మికుల్లో ఉత్సాహాన్ని నింపారు. అధికారుల నిరంకుశత్వానికి చరమగీతం2019 నాటి 55 రోజుల చారిత్రాత్మక సమ్మె అనంతరం ఏకపక్షంగా కార్మిక సంఘాలను రద్దు చేయడంతో ఉద్యోగులు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. "హక్కులకై ప్రశ్నించే గొంతుక లేకపోవడంతో యాజమాన్యం అపరిమిత కిలోమీటర్ల లక్ష్యాలు, మోయలేని పనిభారాన్ని రుద్దింది. అధికారుల నిరంతర వేధింపులతో కార్మికులు మానసికంగా, శారీరకంగా తీవ్ర నరకయాతన అనుభవించారు" అని నేతలు ధ్వజమెత్తారు. దిగివచ్చిన ప్రభుత్వం.. ఫలించిన పోరాటంఎన్ని ఒత్తిళ్లు ఉన్నా ఎంప్లాయిస్ యూనియన్ వెనకడుగు వేయకుండా, ఇతర సంఘాలను ఏకతాటిపైకి తెచ్చి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చిందని స్పష్టం చేశారు. ఈ రణభేరి ఫలితంగానే — రద్దయిన యూనియన్ల పునరుద్ధరణకు ప్రభుత్వం అంగీకారం తెలపడం 2021 పీఆర్సీ (PRC) అమలు దిశగా కదలిక రావడం రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బకాయిల విడుదల ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రాసెస్ ఊపందుకోవడం సాధ్యమయ్యాయని వివరించారు. ఆగస్టు పోరుకు సమరశంఖం వచ్చే ఆగస్టు మాసంలో జరగనున్న ప్రాతినిధ్య ఎన్నికలను పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోల్లో కార్మికులను సమాయత్తం చేసేలా మహా చైతన్య యాత్రలు చేపడుతున్నట్లు నేతలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న, డిప్యూటీ జనరల్ సెక్రటరీ అప్పారావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపాల్, హైదరాబాద్ జోనల్ అధ్యక్షుడు వెంకటేష్, ఏఐటీయూసీసీపీఐ అధ్యక్షుడు ఆంజనేయులు, అధ్యక్షుడు గడ్డం కృష్ణారెడ్డి, రిటైర్డ్ కార్యదర్శి బసన్నలతో పాటు గ్యారేజ్, సీసీఎస్ విభాగాల ప్రతినిధులు, మహిళా ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటర్లు తమ ఓటును నమోదు చేయించుకోవాలి : బీజేపీ



నాగర్ కర్నూల్ రూరల్,
జులై 28 (వుదయం ప్రతినిధి) :

నాగర్ కర్నూల్ మండలంలో SIR మండల ప్రావాస్ అభియాన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. రూరల్ పరిధిలోని గగ్గలపల్లి, మల్కాపూర్, పులిజాల, నల్లవెల్లి, వెంకటాపూర్ గ్రామాలలో ఈ కార్యక్రమం జరిగింది.వివిధ గ్రామాలకు సంబంధించిన బిఎల్ఓలను కలిసి SIR కార్యక్రమ పర్యవేక్షణ నిర్వహించారు. BLO, సూపర్వైజర్, AROతో కలిసి రిపోర్ట్ తీసుకోవడంతో పాటు, కొత్త బూత్ సమాచారం మరియు రేషనలైజేషన్ కోసం దరఖాస్తులు చేయించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటును దుర్వినియోగం కాకుండా వినియోగించుకోవాలని కోరారు. తప్పకుండా ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు చేయించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల సంయోజకులుగా మాకం చంద్రకళ గారు పాల్గొన్నారు. మండల అధ్యక్షుడు నోమేశ్వర్ రెడ్డి, జిల్లా ఆఫీస్ సెక్రటరీ చందు, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, బీజేపీ నాయకులు బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గద్వాలలో బాలకార్మిక వ్యవస్థపై ఉక్కుపాదం!




**ఆపరేషన్ ముస్కాన్–12లో 43 మంది చిన్నారులకు విముక్తి.. ఒక్కరోజే ఎనిమిది మంది రక్షణ**
**తల్లిదండ్రుల అజ్ఞానం, యజమానుల దోపిడీపై కార్మిక శాఖ ఆగ్రహం..**
**నిందితులపై కేసులు నమోదు**

గద్వాల
జూలై 28 (వుదయం బ్యూరో)

పిల్లల భవిష్యత్తును బుగ్గిపాలు చేస్తూ, వారి లేత చేతులకు పారలు, కర్రలు ఇస్తున్న అక్రమార్కులపై జిల్లా యంత్రాంగం సమర శంఖం పూరించింది. బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించడమే లక్ష్యంగా చేపట్టిన 'ఆపరేషన్ ముస్కాన్-12' జిల్లాలో అత్యంత కఠినంగా సాగుతోంది. కార్మిక శాఖ, రక్షక భటశాఖ, మహిళా-శిశు సంక్షేమ, రెవెన్యూ, గ్రామీణాభివృద్ధి సంస్థ మరియు స్వచ్ఛంద సంస్థల సంయుక్త బృందాలు మంగళవారం నిర్వహించిన మెరుపు తనిఖీల్లో మరో ఎనిమిది మంది చిన్నారులను రక్షించారు. దీంతో ఈ విడత ఆపరేషన్ ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు రక్షించిన బాలకార్మికుల సంఖ్య 43కు చేరింది. చిన్నారులను పనుల్లో పెట్టుకుని వారి శ్రమను దోచుకుంటున్న యజమానుల ఉపేక్షించేది లేదని అధికారులు స్పష్టం చేశారు. బాధ్యులైన యజమానులపై స్థానిక పోలీస్ స్టేషన్లలో మొదటి సమాచార నివేదికలు (ఎఫ్ఐఆర్ లు) నమోదు చేసి, చట్టపరమైన చర్యలను వేగవంతం చేశారు. చట్టం అతిక్రమిస్తే జైలు, భారీ జరిమానా తప్పవు:
జిల్లా సహాయ కార్మిక కమిషనర్ బి. వేణుగోపాల్ మాట్లాడుతూ.. బాల మరియు కిశోర కార్మిక (నిషేధం మరియు నియంత్రణ) చట్టం ప్రకారం 14 ఏళ్లలోపు పిల్లలను ఎలాంటి పనుల్లోనూ నియమించకూడదని స్పష్టం చేశారు. అలాగే 14 నుంచి 18 ఏళ్లలోపు ఉన్నవారిని ప్రమాదకర పరిశ్రమలు లేదా ప్రాణసంకటమైన పనుల్లోకి దించడం కడియకండగా నేరమని తెలిపారు.

ఈ చట్టాన్ని ఉల్లంఘించే యజమానులకు ఆరు నెలల నుంచి రెండేళ్ల వరకు జైలుశిక్షతో పాటు ₹20 వేల నుంచి ₹50 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉందన్నారు. ఒకవేళ ఇదే నేరాన్ని రెండోసారి పునరావృతం చేస్తే ఏకంగా ఒకటి నుంచి మూడేళ్ల వరకు కఠిన జైలుశిక్ష తప్పదని హెచ్చరించారు. గొర్రెల కాపరులుగా చిన్నారులు.. తల్లిదండ్రులపై ఆందోళన: జిల్లాలో నిర్వహించిన తనిఖీల్లో దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయని వేణుగోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గొర్రెల కాపరి పనులకు తల్లిదండ్రులే స్వయంగా తమ పిల్లలను పంపుతున్న ఘటనలు అధికంగా కనిపిస్తున్నాయన్నారు. ఆకలి, ఉపాధి సాకుతో చిన్నారుల విద్యను, ఆరోగ్యాన్ని, బంగారు భవిష్యత్తును పణంగా పెట్టవద్దని హితవు పలికారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను తప్పనిసరిగా బడులకు పంపి, వారికి రాజ్యాంగం ప్రసాదించిన విద్యా హక్కును కాపాడాలని విజ్ఞప్తి చేశారు.
1098కు సమాచారం ఇవ్వండి:
ఎక్కడైనా చిన్నారులు కార్మికులుగా మారుతున్నా, ప్రమాదకర పనుల్లో కనిపిస్తున్నా ప్రజలు బాధ్యతగా 1098 ఉచిత బాలల సహాయవాణికి లేదా సమీప కార్మిక, రక్షక భట కార్యాలయాలకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తి గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. బాలకార్మిక రహిత జిల్లాగా గద్వాలను తీర్చిదిద్దడమే ధ్యేయంగా ఈ తనిఖీలను మరింత తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు.

# నిప్పుతో చెలగాటం... ప్రాణాలతో లలాటం!



**రగిలే జ్వాలల నడుమ 'అగ్నిపుత్రుల' పోరాటం**
**మృత్యువు ఒడిలోకి వెళ్లే వీరులకు 'ఆరోగ్య' కవచం**
**విధి నిర్వహణలో విషవాయువులు.. నరనరాన ప్రాణాంతక ఒత్తిడి**
**గద్వాల్, అలంపూర్ కేంద్రాల్లో ముమ్మర వైద్య పరీక్షలు**

గద్వాల
జూలై 28 (వుదయం బ్యూరో)

ఎక్కడైనా మంటలు రేగితే జనం పరుగులు తీస్తారు.. కానీ వాళ్లు మాత్రం ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ఆ అగ్నిగుండంలోకి దూకుతారు! క్షణాల వ్యవధిలో మృత్యువుతో తలపడుతూ ఆపదలో ఉన్నవారి ఊపిరి కాపాడే అగ్నిమాపక సిబ్బంది జీవితం అనుక్షణం ఓ అగ్నిపరీక్ష. విషపూరిత పొగలు, రగిలే నిప్పు కణాలు, రసాయన జ్వాలల మధ్య ప్రాణాలను పణంగా పెడుతున్న ఈ యోధుల దేహాలు లోలోపల నిశ్శబ్దంగా క్షీణించిపోతున్నాయి. ఈ క్రమంలో ప్రాణ రక్షకుల ప్రాణాలను కాపాడేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమరశంఖం పూరించింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డిఎం&హెచ్ ఓ) డా. సంధ్య కిరణ్మయి సంచలనాత్మక నిర్ణయంతో, జిల్లా అగ్నిమాపక అధికారి అశోక్ సమన్వయంతో మంగళవారం గద్వాల్, అలంపూర్ అగ్నిమాపక కేంద్రాలు యుద్ధప్రాతిపదికన వైద్య పరీక్షల కేంద్రాలుగా మారాయి. రక్త నమూనాలు సేకరించి 'టీడీహబ్'కు స్పెక్ట్రమ్ పరీక్షలు! కేవలం బిపి, షుగర్ నామమాత్రపు పరీక్షలతో సరిపెట్టలేదు. అగ్నివీరుల దేహాల్లో దాగున్న గుప్త రోగాలను పసిగట్టేందుకు నమూనాలను సేకరించి, అత్యాధునిక 'టీడీహబ్' ల్యాబ్‌కు తరలించారు. లోపాలు ఉన్నవారికి తక్షణం మందులు అందిస్తూ, ముందస్తు చికిత్సకు శ్రీకారం చుట్టారు. నరనరాన విషవాయువులు... వైద్యాధికారుల తీవ్ర హెచ్చరిక! మంటలు ఆర్పే క్రమంలో ఊపిరితిత్తుల్లోకి చేరే కార్బన్ మోనాక్సైడ్, ప్రమాదకర రసాయన పొగలు శ్వాసకోశ వ్యవస్థను, గుండెను దారుణంగా దెబ్బతీస్తున్నాయని వైద్యాధికారులు నిగ్గుతేల్చారు. అటు వృత్తిపరమైన భయంకర ఒత్తిడి, ఇటు ప్రతికూల వాతావరణం వారి ఆయుష్షును హరిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ ప్రాణాంతక వృత్తిలో ఉంటూ ధూమపానం, మద్యపానం జోలికి వెళితే అది ఆత్మహత్యాసదృశ్యమేనని తీవ్రంగా హెచ్చరించారు. లోకాన్ని కాపాడే ఈ "అగ్నిపుత్రుల" ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కేవలం ప్రభుత్వానిదే కాదు... ఇక్కడి సమాజం నైతిక బాధ్యత అని అధికారులు ఘాటుగా స్పష్టం చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల పనుల్లో నిర్లక్ష్యమా... చర్యలు తప్పవు!



**ఎల్కూర్‌లో ఎంపీడీవో ఆంజనేయరెడ్డి ఆకస్మిక తనిఖీలు**
**నాణ్యత పాటించకుంటే ఉపేక్షించేది లేదని హెచ్చరిక**

మల్దకల్,
జూలై 28 (వుదయం బ్యూరో)

పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ గృహ నిర్మాణ' పథకం అమలులో ఎలాంటి నిర్లక్ష్యాన్ని, జాప్యాన్ని ఉపేక్షించేది లేదని మల్దకల్ మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ఆంజనేయరెడ్డి హెచ్చరించారు. మంగళవారం మండలంలోని ఎల్కూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లతో పాటు కమ్యూనిటీ సోక్‌పిట్ (ఇకుడు గుంతల) పనులను ఆయన మెరుపు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణ పురోగతిని, సామగ్రి నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ... ప్రభుత్వం ఇళ్ల నిర్మాణానికి భారీగా నిధులు కేటాయిస్తోందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిర్దేశిత గడువులోగా నాణ్యమైన ఇళ్లను నిర్మించుకోవాలని స్పష్టం చేశారు. పనుల్లో మందకొడితనం ప్రదర్శిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆదేశించారు. అదేవిధంగా గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరి చేందుకు నిర్మిస్తున్న కమ్యూనిటీ సోక్‌పిట్ పనులను పరిశీలించిన ఆయన, నాణ్యతా ప్రమాణాల్లో ఎలాంటి రాజీ పడకూడదని అధికారులకు మార్గదర్శనం చేశారు. ఈ తనిఖీల్లో ఎల్కూర్ గ్రామ సర్పంచ్ పి. వినోద్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సుభావతితో పాటు స్థానిక ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

# రణభేరి: సర్వైకల్ క్యాన్సర్‌పై ఉక్కుపాదం!




**తెలుగునేలపై ఆరోగ్య విప్లవం.. 'క్యాన్సర్ రహిత' భవిష్యత్తు వైపు బాలికా లోకం!**
**'హెచ్‌పీవీ' రక్షణ కవచం.. ప్రాణాంతక మహమ్మారికి చెక్ పడేలా ప్రత్యేక డ్రైవ్**
**తొలి రోజే 158 మంది విద్యార్థినులకు టీకాలు.. యుద్ధప్రాతిపదికన శతశాతం లక్ష్యం!**

గద్వాల
జూలై 27 (వుదయం బ్యూరో)

మహిళా లోకానికి గుండెకోత మిగులుస్తున్న సర్వైకల్ (గర్భాశయ ముఖద్వార) క్యాన్సర్ మహమ్మారిపై ప్రభుత్వం సమరశంఖం పూరించింది. భావి భారత దిశను మార్చే కౌమార బాలికల ఆరోగ్యంపై పంజా విసురుతున్న ప్రాణాంతక వ్యాధిని ఆదిలోనే తుంచేసేందుకు బృహత్తర శోధనకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన 'హెచ్‌పీవీ' వ్యాక్సినేషన్ యజ్ఞం అత్యంత ఆవేశపూరితంగా, విజయవంతంగా సాగింది. డీఎంహెచ్‌వో డాక్టర్ సంధ్యా కిరణ్ మై ఆదేశాల నడుమ, జిల్లా ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ మహమ్మద్ అజ్గర్ అలీ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ వ్యాక్సినేషన్ రణభేరి మోగింది. 14 నుండి 15 ఏళ్ల వయస్సు గల పసికూనలను ఈ ప్రాణాంతక క్యాన్సర్ దరిచేరకుండా నిరోధించడమే ధ్యేయంగా ఈ డ్రైవ్ చేపట్టారు. "నేటి వ్యాక్సిన్.. రేపటి సర్వైకల్ క్యాన్సర్ రహిత భారత్‌కు పునాది" అని, ఈ టీకా ప్రతి ఆడబిడ్డకూ ప్రాణరక్షణ కవచమని వైద్యాధికారులు చాటిచెప్పారు. పక్కా భద్రత.. సవాలుగా శతశాతం లక్ష్యం:పాఠశాలలోని మొత్తం 289 మంది విద్యార్థినుల్లో తొలి విడతగా 158 మందికి సమర్థవంతంగా టీకా వేసి, సురక్షితంగా రక్షణ కల్పించారు. వ్యాక్సిన్ ఇచ్చిన పిదప ఏ ఒక్క విద్యార్థినికి చిన్నపాటి అసౌకర్యం కూడా కలగకుండా 30 నిమిషాల పాటు వైద్యాధికారుల నిశిత పరిశీలనలో ఉంచారు. అందరూ క్షేమంగా ఉన్నారని నిర్ధారించాకే ఇళ్లకు పంపడం విశేషం. మిగిలిన విద్యార్థినుల తల్లిదండ్రులకు ఉన్న అపోహలను పటాపంచలు చేసి, వారిలో పూర్తి అవగాహన కల్పించడం ద్వారా అతిత్వరలోనే 100% వ్యాక్సినేషన్ లక్ష్యాన్ని చేరి తీరతామని అధికారులు సవాలుగా ప్రకటించారు. ఈ మహాయజ్ఞంలో వైద్యాధికారి డాక్టర్ శరణ్య, ఎంసీహెచ్ హెల్త్ సూపర్వైజర్ సుబ్బలక్ష్మి, ఏఎన్ఎంలు గ్రేస్, అజుబా, ఆశా కార్య కర్తలు సైనికుల్లా శ్రమించారు. పాఠశాల హెచ్ఎం జహరుద్దీన్, ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి మరియు ఉపాధ్యాయ బృందం ముందస్తు ఏర్పాట్లను సక్రమంగా నిర్వహించి కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# భక్తిశ్రద్ధలతో విశ్వశాంతి మహాయాగం



కల్వకుర్తి,
జులై 28 (వుదయం ప్రతినిధి) :

విశ్వశాంతి మహాయాగం కల్వకుర్తిలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతినిత్యం హోమాలు, యాగాలు అంగరంగ వైభవంగా జరుపుతున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పూజా కార్యక్రమాలకు తరలివస్తున్నారు. సామూహిక కుంకుమార్చనలు, హోమాలు కన్నుల పండుగగా కొనసాగుతున్నాయి. మానవాళి సుఖశాంతులతో ప్రపంచమంతా జీవించాలనే సంకల్పంతో నిర్వహిస్తున్న యాగానికి భక్తులు తరలివచ్చి తమ వంతు సేవతోపాటు పూజా కార్యక్రమాలలో భాగస్వామ్యం అవుతున్నారు. స్వామి ప్రవచనాలు భక్తులను ఆకట్టుకున్నాయిఈ సందర్భంగా శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామి వారి ప్రవచనాలు భక్తులను ఆకట్టుకున్నాయి. యాగం ఉద్దేశం, మానవ జీవితంలో నడవడిక తదితర అంశాలను భక్తులకు అర్థమయ్యేలా ఆయన వివరించారు. మనసులో ఎలాంటి కల్మషం లేకుండా దేవునిపై నమ్మకం పెట్టి చేసే ప్రతి కార్యక్రమం ముందుకు సాగుతుందని చెప్పారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు నిలయమని, "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునేది సనాతన ధర్మంలోనే ఉంటుందన్నారు. తమ ధర్మాన్ని ఆచరించడంతోపాటు సమాజంలోని ఇతరులకు తన వంతు సహాయం చేయడం ముఖ్యమని, దైవచింతన ఉండాలని స్వామీజీ ప్రవచించారు.హోమాలు కళ్యాణ మహోత్సవంమంగళవారం ఉదయం మన్యుసూక్త హోమం, కుజదోష నివారణ హోమాలు, సుబ్రహ్మణ్య స్వామి వారికి అభిషేక అర్చన హోమాలు, సరస్వతి పూజలు, హోమాలు, సామూహిక కుంకుమార్చనలు జరిగాయి. రాత్రి శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. 91వ విశ్వశాంతి మహాయాగంలో ఆర్డిఓ జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాగశాల ప్రదక్షిణ, మహా శివునికి అభిషేకం నిర్వహించి స్వామీజీ ఆశీస్సులు అందుకున్నారు. ప్రపంచ మానవాళి సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ చేస్తున్న మహాయాగం ఎంతో గొప్పదని ఆర్డిఓ అన్నారు. ఎక్సైజ్ సిఐ జిల్లెల్ల వెంకటరెడ్డి హోమంలో పాల్గొని స్వామి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో జూలూరు రమేష్ బాబు, పసుల రమాకాంత్ రెడ్డి, బీచని బాలకృష్ణ, చిగుళ్లపల్లి సతీష్, పోలా సురేందర్, గుబ్బ వెంకటేష్, శేఖర్, ప్రకాష్, కల్మచర్ల గోపాల్, గుబ్బ కిషన్, మురళి, మాచిపెద్ది అశోక్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో హెచ్చరిక.. ఆరుతడి పంటలే మేలు



**సంప్రదాయ సాగుపై పునరాలోచించాలి**
**శాస్త్రవేత్తల సూచించిన పంటలనే ఎంచుకోండి**
**రైతులకు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపు**

గద్వాల,
జూలై 28 (వుదయం బ్యూరో)

ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు సంప్రదాయ పంటల సాగుపై పునరాలోచించి, ఆరుతడి, స్వల్పకాలిక ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. వాతావరణ శాఖ అంచనాలు, నీటి లభ్యత, వ్యవసాయ శాఖ శాస్త్రీయ సూచనలను అనుసరించి సాగు చేపడితే తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. రైతులకు నష్టం జరగకుండా ముందస్తు అవగాహన కార్యక్రమాలను ప్రభుత్వం విస్తృతంగా నిర్వహిస్తోందన్నారు.మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో నిర్వహిస్తున్న 'రైతు నేస్తం' 100వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని గద్వాల మండలం చెనుగొనిపల్లి రైతు వేదికలో కలెక్టర్ వీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అందించిన శాస్త్రీయ వ్యవసాయ సూచనలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటికే వర్షపాతం గణనీయంగా తగ్గిందని, రానున్న రోజుల్లోనూ వర్షాభావ పరిస్థితులు కొనసాగే అవకాశాలను విస్మరించరాదన్నారు. ఇటీవల అక్కడక్కడా వర్షాలు కురిసినా వాటిని చూసి అధిక నీటి అవసరమున్న పంటలను సాగు చేయడం ప్రమాదకరమని హెచ్చరించారు. ప్రస్తుతం ప్రాజెక్టుల్లోని నీటిని తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని దశలవారీగా వినియోగిస్తున్నా మని, సాగునీటి విడుదలపై పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. వర్షాలు కురుస్తున్నాయనే అంచనాతో నీటిని పూర్తిస్థాయిలో విడుదల చేస్తే తరువాతి దశలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు తలెత్తవచ్చని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తల సూచనల మేరకు తక్కువ నీటితో సాగయ్యే స్వల్పకాలిక పంటలు, ఆరుతడి పంటలు, ఉద్యాన పంటలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు. పంటల వైవిధ్యీకరణ ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయిల్ పామ్ సాగుతో పాటు పంటల వైవిధ్యీకరణలో ఆదర్శంగా నిలిచిన ప్రగతిశీల రైతులను, వ్యవసాయాభివృద్ధికి విశేష సేవలందించిన వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఘనంగా సన్మానించి అభినందించారు.
ఈ కార్యక్రమంలో గద్వాల తహసీల్దార్ హరికృష్ణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రాజ్‌కుమార్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, చెనుగొనిపల్లి సర్పంచ్ పద్మ, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలే చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది

**పోషణతో పాటు నాణ్యమైన విద్య అందించాలి**
**పిల్లల ఎదుగుదలపై నిరంతర పర్యవేక్షణ.. అధికారులకు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశం**

గద్వాల
జూలై 28 (వుదయం బ్యూరో)

చిన్నారుల సమగ్ర వికాసానికి అంగన్వాడీ కేంద్రాలు కీలక వేదికలని, పోషకాహారంతో పాటు నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యను అందించి వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం గద్వాల మండలం చెనుగొనిపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, కేంద్రంలో అమలవుతున్న సేవలు, పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, బోధన, హాజరు నమోదులను పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. కేంద్రాల్లో ప్రతి చిన్నారి క్రమం తప్పకుండా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, విద్యా ప్రమాణాలు, పోషకాహార నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. చిన్నారుల్లో అభ్యాస నైపుణ్యాలు పెంపొందించేలా పూర్వ ప్రాథమిక విద్యను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.
పోషకాహార లోపాన్ని ముందుగానే గుర్తించాలి సామ్ మామ్ , స్టంటింగ్ వంటి పోషకాహార లోప సమస్యలతో బాధపడుతున్న చిన్నారులను ముందుగానే గుర్తించి, వారికి ప్రత్యేక పోషకాహారం అందిస్తూ నిరంతర వైద్య పర్యవేక్షణ కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి చిన్నారి బరువు, ఎత్తు, వయస్సుకు అనుగుణంగా ఎదుగుదలను క్రమం తప్పకుండా నమోదు చేసి పర్యవేక్షించాలని సూచించారు. జీవనశైలిపై తల్లిదండ్రులకు నిరంతరం అవగాహన కల్పించాలని వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు. చిన్నారులతో మమేకమైన కలెక్టర్ తనిఖీ అనంతరం చిన్నారులతో ఆప్యాయంగా మాట్లాడిన కలెక్టర్, వారి చదువు, ఆటపాటల గురించి అడిగి తెలుసుకున్నారు. పిల్లలు ఉత్సాహంగా, చురుకుగా ఉండడంపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, ఇదే స్ఫూర్తితో ఉపాధ్యాయులు బోధన కొనసాగిస్తూ పిల్లల్లో క్రమశిక్షణ, సృజనాత్మ కత, అభ్యాస సామర్థ్యాలను మరింత పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గద్వాల తహసీల్దార్ హరికృష్ణ, అంగన్వాడీ టీచర్, సిబ్బంది, చిన్నారులు పాల్గొన్నారు.

# రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగింపు....

**పిల్లుట్లగ్రామ సర్పంచ్ మురళి గౌడ్....**

వుదయం న్యూస్
శివ్వంపేట జులై 28.....

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని పిలుట్ల గ్రామంలో ప్రారంభం కానున్న సిసి రోడ్డు పనులు. రోడ్డుకు అడ్డంగా ఉన్న కరెంటు స్తంభాల్ని ఈరోజు పిల్లుట్ల గ్రామ సర్పంచ్ బుర్ర మురళి గౌడ్ గ్రామంలో ప్రజల సౌకర్యార్థం చేపట్టిన సిసి రోడ్డు పనులకు విద్యుత్ స్తంభాలు అడ్డంగా రావడంతో నేడు విద్యుత్ శాఖ అధికారి ఏఈ నరేందర్ తో మాట్లాడి . సర్పంచి మురళిగౌడ్ దగ్గరుండి స్తంభాల్ని పక్కకు మార్పించినట్లు పేర్కొన్నారు. ఇరుకైన మార్గంలో సిసి రోడ్ల నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ఆయన వివరించారు. గ్రామ అభివృద్ధి నా లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గొల్ల స్వామి. గ్రామ కార్యదర్శి నాగేష్. గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## పర్వతగిరి మండల కేంద్రం లో గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యా బోధన, వసతులను పరిశీలించిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్. సత్య శారదా దేవి

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు
### హాస్టల్ లో హాజరు పట్టికను పరిశీలించి విధులకు హాజరుకాని సిబ్బందిపై విధులలో అలసత్వం వార్డెన్ పై అగ్రహం వ్యక్తం



పర్వతగిరి , జులై 28 ( వుదయం ప్రతినిధి ):పర్వతగిరి మండల కేంద్రం లో మంగళవారం గిరిజన ఆశ్రమ పాఠశాలను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలల్లో విద్యా బోధన, వసతి సౌకర్యాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు వెళ్లిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు విద్యార్థులతో కలిసి నేలపై కూర్చొని మధ్యాహ్న భోజనం చేశారు.

ఈ సందర్భంగా ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా, వసతి సౌకర్యాలను పరిశీలించి, విద్యార్థులతో మమేకమయ్యారు. విద్యార్థులను చదువు, వసతి, భోజనం తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై విద్యార్థులకు అందుతున్న భోజనం వసతి త్రాగునీరు పరిశుభ్రత మరుగుదొడ్ల సౌకర్యాలను పరిశీలించారు. హాస్టల్ లో హాజరు పట్టికను పరిశీలించి విధులకు హాజరుకాని సిబ్బందిపై మండిపడ్డారు విధులలో అలసత్వం నిర్వహిస్తున్న వార్డెన్ పై అగ్రహం వ్యక్తం చేశారు విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడి వారి విద్యాభ్యాసం వసతి భోజనం ఇతర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అందుతున్న సదుపాయాలను పరిశీలించిన ఎమ్మెల్యే విద్యార్థుల సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఆహార నాణ్యతను తెలుసుకున్నారు. ఇటీవల పాఠశాలను సందర్శించిన సందర్భంగా విద్యార్థులు దుప్పట్లు కావాలని ఎమ్మెల్యేను కోరడంతో నేడు మంగళవారం ఎమ్మెల్యే కలెక్టర్ తో కలిసి 150 మంది విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు విద్యార్థులకు ఆటలకు అవసరమైన సామాగ్రి కూడా ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.

అనంతరం విద్యార్థులతో కలిసి నేలపై కూర్చొని మధ్యాహ్న భోజనం చేశారు. ఐపీఎస్ అధికారిగా పదవీ విరమణ చేసిన ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, ఐఏఎస్ అధికారి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తమతో కలిసి భోజనం చేయడంతో ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ టీ. వెంకటస్వామి ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు ఇస్లావత్ సావిత్రి , వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు , స్థానిక సర్పంచ్ ఛీదురు శంకర్ , గ్రామ శాఖ అధ్యక్షులు కుసం రామ చందర్ , మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మట్టపల్లి వెంకటేశ్వరరావు , అయినవోలు దేవస్థానం డైరెక్టర్ వెంకన్న , మండల గ్రామ ముఖ్య నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండల ఫోటోగ్రాఫర్ల అత్యవసర సమావేశంలో సభ్యత్వం, గుర్తింపు కార్డు తప్పనిసరి.
### అధ్యక్షుడు గిరగాని దుర్గేష్ గౌడ్.



వరంగల్ జిల్లా నర్సంపేట వుదయం ప్రతినిధి జూలై 28. నర్సంపేట పట్టణంలోని ద్వారకపేట్ రోడ్డులో ఉన్న శ్రీ కంఠమహేశ్వరుని ఆలయ ప్రాంగణంలో మంగళవారం నర్సంపేట ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని పలు గ్రామాలు, తండాల నుంచి ఫోటోగ్రాఫర్లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు గిరగాని దుర్గేష్ గౌడ్ మాట్లాడుతూ, మండలంలోని ప్రతి ఫోటోగ్రాఫర్ యూనియన్ సభ్యత్వం పొందడంతో పాటు గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకుని వృత్తిని కొనసాగించాలని సూచించారు. కేవలం రూ 10 సభ్యత్వ రుసుముతో కుటుంబ భరోసా పథకం ద్వారా ప్రమాదవశాత్తు మరణించిన సభ్యుల కుటుంబాలకు రాష్ట్ర స్థాయి నుంచి లక్ష రూపాయలకు పైగా ఆర్థిక సహాయం అందే అవకాశం ఉంటుందని వివరించారు. యూనియన్ నియమ నిబంధనలను ప్రతి సభ్యుడు పాటిస్తూ సంఘ బలోపేతానికి సహకరించాలని, అలాగే కుటుంబ ఆర్థిక భద్రత కోసం సభ్యత్వాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆగస్టు నెలలో నిర్వహించనున్న మండల స్థాయి సమావేశం, ఎన్నికలకు మండలంలోని ప్రతి గ్రామం, తండా నుంచి ఫోటోగ్రాఫర్లు తప్పనిసరిగా హాజరై సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, కోశాధికారి తక్కలపల్లి సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శి దొంతి సంతోష్, సహాయ కార్యదర్శి ఎస్.డి. జావిద్, సలహాదారులు కుసుమ శంకర్, అల్లంపెల్లి నరేష్, ప్రచార కార్యదర్శులు బేతి కన్నయ్య, తాటికొండ శివ, కార్యవర్గ సభ్యులు రావుల శ్రీనివాస్, రాజు వెంకన్న, మోహన్, వేణు, అనిల్, ఆకుల రాజుతో పాటు ఫోటోగ్రాఫర్లు మార్కండేయు, వెంకట్ రెడ్డి, రాజకుమార్, రామారావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



తొర్రూరు, జూలై 28 (వుదయం ప్రతినిధి):
మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మండలంలోని కొమ్మనపల్లి తండా బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి పాడియా మురళి కుమార్తె ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందడంతో మంగళవారం బిఆర్ఎస్ నాయకులు సందర్శించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి ఎరబెల్లి దయాకర్ రావు సహకారంతో బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. సందర్శించిన వారిలో తొర్రూరు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు,మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్, తొర్రూరు పట్టణ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, గ్రామ ఇంచార్జి హపావత్ సురేష్ నాయక్,సీనియర్ నాయకులు మాలోత్ కాలు నాయక్, బిఆర్ఎస్ గ్రామ నాయకులు బాసు నాయక్,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి: కాంబత్తుల సాంబయ్య.



పరకాల జులై 28 (వుదయం ప్రతినిధి): పరకాల పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని చేనేత సహకార సంఘం గౌరవ డైరెక్టర్ కాంబత్తుల సాంబయ్య అన్నారు. సంఘం ఆవరణలో మంగళవారం రోజున ఒక పూల మొక్కను నాటి ''గ్రీన్ ఛాలెంజ్'' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం సంఘంలోని మిగిలిన సభ్యులకు గ్రీన్ ఛాలెంజ్ విసురుతూ ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. మొక్కల పెంపకంతో పర్యావరణ సమతుల్యత కాపాడటంతో పాటు భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని ఆయన పేర్కొన్నారు. సభ్యులు ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించి మరింత మందిని గ్రీన్ ఛాలెంజ్‌లో భాగస్వాములను చేయాలని కోరారు.

## జాతీయ కుష్టు నివారణ కార్యక్రమ సర్వే నిర్వహణ



ధర్మసాగర్ జులై 28(వుదయం ప్రతినిధి)
ఈరోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు నేషనల్ లెప్రసీ ఎరాడికేషన్ ప్రోగ్రాం (ఎన్ ఎల్ ఈ పి) ఆధ్వర్యంలో కరుణాపురం గ్రామంలోని కరుణ డెవలప్‌మెంట్ సొసైటీలో కుష్టు వ్యాధి సర్వే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ మదన్ మోహన్ రావు సందర్శించి, పూర్వ కుష్టు వ్యాధిగ్రస్తుల ఆరోగ్య పరిస్థితులు, జీవన విధానం, వారి ప్రస్తుత స్థితిగతులను స్వయంగా పరిశీలించి తెలుసుకున్నారు. అనంతరం సేకరించిన వివరాల ఆధారంగా సమగ్ర నివేదికను తయారు చేసి ఉన్నతాధికారులకు సమర్పించడం జరిగింది. అలాగే లబ్ధిదారులకు అవసరమైన ఆరోగ్య సూచనలు, జాగ్రత్తలు వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుండి డిపిఎంఒ లు డా. మధుపాక ఎల్లయ్య, బి. దేవి సింగ్, ఎన్. రవీందర్, పెద్ద పెండ్యాల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మెడికల్ ఆఫీసర్ డా. మహేందర్ రావు, ఏఎన్ఎంలు సీతాదేవి, రజిత, ఆశా కార్యకర్తలు రజిత, లక్ష్మి, మహేశ్వరి, రాణి, కరుణాపురం రామిరెడ్డి, కాలనీ అధ్యక్షుడు, మాజీ అధ్యక్షుడు మైదం ఉపేందర్, సోమ్లా, భిక్షపతి, అలాగే కాలనీ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## యశోద ఆస్పత్రిలో పెద్ది సుదర్శన్ రెడ్డిని పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి.

ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే.



పరకాల జులై 28 (వుదయం ప్రతినిధి): రెండు రోజుల క్రితం తీవ్ర అస్వస్థతకు గురై సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు. ఆయన త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజల మధ్యకు రావాలని ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే దొంతిని మర్యాదపూర్వకంగా కలసిన సొసైటీ చైర్ పర్సన్లు.



ఖానాపురం, జూలై 28 (వుదయం ప్రతినిధి):
నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని హనుమకొండలోని ఎమ్మెల్యే ఇంటి వద్ద ఇటీవలే నూతనంగా నామినేట్ గా ఎన్నికైన సొసైటీ చైర్ పర్సన్లుగా నియమితులైన చైర్ పర్సన్లందరూ ఎమ్మెల్యే దొంతిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూల బొకే అందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతనంగా నియమితులైన చైర్ పర్సన్లు నర్సంపేట సొసైటీ చైర్ పర్సన్ బొబ్బల రమణారెడ్డి, నెక్కొండ సొసైటీ చైర్ పర్సన్ శ్రీపాల్ రెడ్డి, చేన్నారావుపేట సొసైటీ చైర్ పర్సన్ భూక్యా గోపాల్ నాయక్, ఖానాపురంశీ సొసైటీ చైర్ పర్సన్ వల్లే శ్రీనివాస్ యాదవ్, నల్లబెల్లి సొసైటీ చైర్ పర్సన్ రఘుపతిరావు, దుగ్గొండి సొసైటీ చైర్ పర్సన్ కుమారస్వామి, మందపెల్లి సొసైటీ చైర్ పర్సన్ తోకల శ్రీనివాస్ రెడ్డి, నాచనపెల్లి సొసైటీ చైర్ పర్సన్ చెన్నూరి కిరణ్ రెడ్డి, సాయిరెడ్డిపల్లె సొసైటీ చైర్ పర్సన్ ఆవుల శ్రీనివాస్, గురజాల సొసైటీ చైర్ పర్సన్ ప్రసాద్, సూరిపెల్లి సొసైటీ చైర్ పర్సన్ మధాటి శ్రీను, అమీనాబాదు సొసైటీ చైర్ పర్సన్ మొగిలి వెంకట్ రెడ్డి, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి బ్యాంకింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



తొర్రూరు, జూలై 28 (వుదయం ప్రతినిధి):గ్రామీణ ప్రాంత ప్రజలు డిసిసి బ్యాంకింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని డిసిసి బ్యాంకు మేనేజర్ ఎం.పూర్ణచందర్ కోరారు. డిసిసిబి తొర్రూరు శాఖ ఆధ్వర్యంలో నాబార్డ్ సహకారంతో మంగళవారం మండలంలోని మడిపల్లి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ నలుగురు రామలింగం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు ప్రవేశపెట్టిన రాణి రుద్రమ డిపాజిట్ పథకం కింద ఖాతాదారులకు అత్యధికంగా 8.10 శాతం అందిస్తున్నట్లు తెలిపారు. రైతుల అభివృద్ధి కోసం దీర్ఘకాలిక రుణాలు బర్రెలు,గొర్రెలు, ట్రాక్టర్లు, కార్లు, హార్వెస్టర్లు కొనుగోలు చేసేందుకు రుణ సదుపాయాలు, హౌసింగ్, ఎడ్యుకేషన్ లోన్లు అందుబాటులో ఉంటాయన్నారు. రైతులు, మహిళ సభ్యులకు లోన్లు వర్తిస్తుందన్నారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో సులభతరం చేసేందుకు ఆన్ లైన్ బ్యాంకింగ్, యూపీఐ, మొబైల్ బ్యాంకింగ్, లాకర్ సదుపాయాలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రమాద బీమా లాంటి పథకాలు అందిస్తుందన్నారు. డిసిసి బ్యాంక్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు పిఏసిఎస్ డైరెక్టర్ కేతిరెడ్డి పాపిరెడ్డి,బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ కృష్ణ కాంత్,బ్యాంకు సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవ 'ట్రైన్ ది ట్రైనర్స్' కార్యక్రమానికి విశిష్ట సేవలు

### డా. ఎస్. ఎల్. ఎన్. టి. శ్రీనివాస్‌ను సత్కరించిన టీటీడీ ఈఓ ఎం. రవిచంద్ర, ఐఏఎస్.





వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి జూలై 28. శ్రీవారి సేవలో భాగంగా నిర్వహిస్తున్న 'ట్రైన్ ది ట్రైనర్స్' కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడంలో విశిష్ట సేవలు అందించిన డా. ఎస్. ఎల్. ఎన్. టి. శ్రీనివాస్ ని తిరుమల తిరుపతి దేవస్థానాల కార్యనిర్వహణాధికారి ఎం. రవిచంద్ర, ఐఏఎస్ తిరుమల సేవా సదన్‌లో ఘనంగా సత్కరించారు. శ్రీవారి సేవకులు, గ్రూప్ సూపర్వైజర్లకు నాణ్యమైన శిక్షణ అందించేందుకు సమగ్ర శిక్షణా రూపకల్పనలో డా. శ్రీనివాస్ విశేష కృషి చేశారు. శిక్షణా మాడ్యూల్స్ రూపకల్పన, ప్రామాణిక నిర్వహణ విధానాలు (ఎస్ ఓ పిఎస్ ), రిపోర్టింగ్ ఫార్మాట్లు, సేవా ప్రాంతాల వారీగా విధులు--బాధ్యతల మార్గదర్శకాలు, నాయకత్వ వికాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, క్షేత్రస్థాయి శిక్షణా విధానాల రూపకల్పనలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఈ 'ట్రైన్ ది ట్రైనర్స్' కార్యక్రమం ద్వారా నైపుణ్యం కలిగిన మాస్టర్ ట్రైనర్లను తయారు చేసి, వారి ద్వారా శ్రీవారి సేవకులకు ఆధ్యాత్మిక విలువలు, సేవాభావం, క్రమశిక్షణ, వృత్తిపరమైన నైపుణ్యం, సమన్వయ భావం మరియు యాత్రికులకు ఉత్తమ సేవలు అందించే సామర్థ్యాన్ని పెంపొందించడం ప్రధాన లక్ష్యంగా ఉంది. ఈ సందర్భంగా టీటీడీ ఈఓ రవిచంద్ర మాట్లాడుతూ, డా. శ్రీనివాస్ అందించిన శిక్షణా నైపుణ్యం, దశాబ్దాల అనుభవం శ్రీవారి సేవ వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు, కోట్లాది మంది భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు దోహదపడుతుందని ప్రశంసించారు. సత్కారానికి స్పందించిన డా. ఎస్. ఎల్. ఎన్. టి. శ్రీనివాస్, ఈ గౌరవాన్ని అందించిన టీటీడీ ఈఓ ఎం. రవిచంద్ర, ఐఏఎస్, ముఖ్య ప్రజాసంబంధాల అధికారి డా. రవి మరియు టీటీడీ యాజమాన్యానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "మానవ సేవయే మాధవ సేవ" అనే మహోన్నత భావనతో, శ్రీవారి భక్తులకు మరింత నాణ్యమైన సేవలు అందించేందుకు శిక్షణా వ్యవస్థల అభివృద్ధికి తన వంతు సేవలను నిరంతరం కొనసాగిస్తానని ఆయన తెలిపారు.

## మేదరి మహేంద్ర డెకరేషన్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక





కాజిపేట్, జూలై 28 (వుదయం ప్రతినిధి) : హనుమకొండ మేదరి మహేంద్ర డెకరేషన్ అసోసియేషన్ నూతన పాలకవర్గ ఎన్నికలు మంగళవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం అధ్యక్షులు జుర్రిగల శ్రీనివాస్, తుమ్మల శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై, ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించి నూతన కమిటీని ప్రకటించారు. హనుమకొండ జిల్లా మేదరి మహేంద్ర కమిటీ సభ్యుల సమక్షంలో సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షులు చిలువేరు రవికుమార్,
ప్రధాన కార్యదర్శి ఎస్. దిలీప్ కుమార్,
కోశాధికారి అలిపిరెడ్డి శ్రీనివాస్,
ఉపాధ్యక్షులు కోరుట రమేష్, మన్నె రమేష్,
ప్రచార కార్యదర్శి మన్నె మారుతి,
సహాయ కార్యదర్శి చిలువేరు రఘుపతి,
సహాయ కోశాధికారి దీకొండ నవీన్,
సహాయ ప్రచార కార్యదర్శి తుమ్మల విజయ్,
కార్యవర్గ సభ్యులుగా రేపాల రవీందర్, దీకొండ శ్రావణ్, రేపాల హరీష్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కమిటీ సభ్యులకు రాష్ట్ర మేదరి మహేంద్ర సంఘం తరఫున నాయకులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీ సభ్యులు సంఘ అభివృద్ధికీ, సభ్యుల సంక్షేమానికి నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా మేదరి మహేంద్ర కమిటీ సభ్యులు, అసోసియేషన్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తొర్రూరు పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్



తొర్రూరు, జూలై 28 (వుదయం ప్రతినిధి):
క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ లో భాగంగా మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ తొర్రూరు పట్టణంలోని డాక్టర్ గణేష్ స్కాన్ మరియు డెంటల్ హాస్పిటల్ ను, నిర్మల్ హాస్పిటల్ ను, సాయి మల్టీస్పెషల్టి హాస్పిటల్, విజయలక్ష్మి ప్రైవేట్ ఆస్పత్రులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ తనిఖీలలో అధికారి ఆసుపత్రి రికార్డులను మరియు సర్టిఫికెట్లను, వ్యాధిగ్రస్తులకు కనీస సౌకర్యాలను పరిశీలించి, ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులకు మరియు డాక్టర్లకు నియమ నిబంధనలు అనుసరించి ఆసుపత్రులను కొనసాగించాలని మరియు అనుమతులు లేకుండా కొనసాగిస్తే క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ మరియు పి ఎస్ సి పి ఎన్ డి టి ఆక్ట్ ప్రకారం స్కానింగ్ సెంటర్లు, ఆసుపత్రుల పై చట్టరీత్య చర్య తీసుకుంటామని ఆస్పత్రుల నిర్వాహకులకు, డాక్టర్లకు సూచించి, అనుమతులు లేకుండా నడిపే ఆసుపత్రులను సీజ్ చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో రాజకుమార్, రాకేష్ మనోహర్, కృష్ణ, సత్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ శ్రేయస్సు కోసం

### శ్రీ భక్తాంజనేయస్వామి ఆలయంలో వరుణ యాగం.

**సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ప్రత్యేక పూజలు..**



పరకాల జులై 28 (వుదయం ప్రతినిధి): పరకాల మండలం మల్లక్క పేట గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ భక్తాంజనేయస్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు తొలగి రైతాంగానికి మేలు కలగాలని ఆకాంక్షిస్తూ మంగళవారం రోజున వైభవంగా వరుణ యాగం నిర్వహించారు. ఆలయ ఈవో రత్నాకర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు కాటూరి జగన్నాథాచార్యులు ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల మధ్య యాగం నిర్వహించారు. రాష్ట్రంలో తగినంత వర్షాలు కురవక పంటలు ఎండిపోతుండటంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్న నేపథ్యంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు నిండాలని, రైతుల కష్టాలు తొలగి సస్యశ్యామల తెలంగాణగా మారాలని స్వామివారిని ప్రార్థిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు శరత్ చంద్ర ఆచార్య, రాఘవాచార్య, ఆలయ సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ తో ఇస్త్రీ డబ్బా దగ్ధం



హసన్ పర్తి జూలై28 (వుదయం ప్రతినిధి): షార్ట్ సర్క్యూట్ తో ఇస్త్రీ డబ్బా దగ్ధమైన సంఘటన గ్రేటర్ పరిధిలో ని 55 డివిజన్ భీమారం కాకతీయ కాలనీ లో మంగళవారం చోటుచేసుకుంది. బాధితుడు శాగంటి సంపత్ తెలిపిన వివరాల ప్రకారం రోజు మాదిరిగానే సోమవారం రాత్రి ఇస్త్రి చేసిన బట్టలు, ఇస్త్రి పెట్టె , డబ్బా లో పెట్టి తాళం వేసి వెళ్లాడని మంగళవారం తెల్లవారుజామున షార్ట్ సర్క్యూట్ తో ఇస్త్రీ డబ్బాలో మంటలు చెలరేగినట్లు చుట్టుపక్కల వాళ్ళు కె.యూ పోలీసులకు సమాచారం అందించగా వెంటనే పోలీసులు ఫైర్ ఇంజన్ ద్వారా మంటలు అర్పినట్లు తెలిపాడు. ఇస్త్రి డబ్బా లో వినియోదరులు ఇచ్చిన విలువైన ఇస్త్రి చేసిన పట్టు చీరలు, బట్టలు ఉన్నట్టు తెలిపాడు. తన జీవనాధారమైన డబ్బా షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమవడం ఎం చేయాలో అర్ధం కానీ పరిస్థితి నెలకొందని సంపత్ విచారణ వ్యక్తం చేశారు.

# అభివృద్ధి పనుల ప్రత్యేక సర్వసభ్య సమావేశం.

**మండల అభివృద్ధి అధికారి వనపర్తి అద్వైత.**



ఖానాపురం, జూలై 28 (వుదయం ప్రతినిధి ):మండలంలోని 21 గ్రామపంచాయతీల అభివృద్ధి పనులపై నేడు బుధవారం సాయంత్రం మూడు గంటలకు రైతు వేదిక కార్యాలయంలో అధికారులకు ప్రజాప్రతినిధులకు ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి వనపర్తి అద్వైత తెలిపారు.
ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ నేడు నిర్వహించే ప్రత్యేక సర్వసభ్య సమావేశానికి మండలంలోని ఇరవై ఒక్క గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులు సకాలంలో సమావేశానికి హాజరు కాగాలని ఎంపీడీవో తెలిపారు.

## రహదారులపై పశువులను విడిచిపెట్టవద్దు

**పరకాల మున్సిపల్ కమిషనర్ పవన్ హెచ్చరిక.**



పరకాల జులై 28 (వుదయం ప్రతినిధి): పరకాల పురపాలక సంఘం పరిధిలోని ప్రధాన రహదారులపై ఆవులు, ఇతర పశువులు స్వేచ్ఛగా సంచరించడం వల్ల వాహనదారులు, పాదచారులు మరియు ప్రజలకు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని మున్సిపల్ కమిషనర్ పి. పవన్ తెలిపారు.
ఈ మేరకు పశువుల యజమానులకు ఆయన ముఖ్య విజ్ఞప్తి చేశారు. ఈ ప్రకటన విడుదలైన తేదీ నుంచి మూడు రోజుల్లోపు తమ పశువులను రహదారుల నుంచి తొలగించి, ఇంటి ఆవరణలో లేదా తగిన ప్రదేశాల్లో భద్రంగా ఉంచాలని సూచించారు.గడువు ముగిసిన తర్వాత కూడా రహదారులపై సంచరించే ఆవులు, ఇతర పశువులను పురపాలక సంఘం అధికారులు స్వాధీనం చేసుకుని గోశాలకు తరలిస్తారని, అనంతరం అమలులో ఉన్న నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపడతామని కమిషనర్ హెచ్చరించారు.ప్రజల ప్రాణ, ఆస్తి భద్రత దృష్ట్యా పశువుల యజమానులందరూ మున్సిపాలిటీకి సహకరించి, తమ పశువులను రహదారులపై విడిచిపెట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ పి. పవన్ విజ్ఞప్తి చేశారు.

# ధర్మపురిలో భారతీయ జనతా పార్టీ మండల ప్రవాస ప్రచారం



ధర్మపురి, జూలై 28 (వుదయం ప్రతినిధి):
ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని,అర్హు లైన ప్రతి ఒక్కరినీ ఓటరు జాబితాలో చేర్పించేలా కార్య కర్తలు కృషి చేయాలని భార తీయ జనతా పార్టీ నాయకుడు మంచే రాజేష్ పిలుపునిచ్చారు. ప్రత్యేక మండల ప్రవాస ప్రచార కార్యక్రమంలో భాగంగా ధర్మపు రి పట్టణ అధ్యక్షుడు గాజు భా స్కర్ నాయకత్వంలో అవగా హన కార్యక్రమం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మంచే రాజేష్ మాట్లాడుతూ కార్య కర్తలు ఇంటింటికీ తిరుగుతూ ఓటరు నమోదుపై ప్రజలకు వివరించాలని సూచించారు. అనంతరం ఒక కార్యకర్త ఇంట్లో భోజనం చేసి, క్షేత్రస్థాయిలో కార్యక్రమ నిర్వహణపై మండల, పోలింగ్ కేంద్రాల కమిటీలసభ్యు లు, శక్తి కేంద్రాల బాధ్యతలకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్ర మంలో పార్టీ జిల్లా ప్రధాన కార్య దర్శి పిల్లి శ్రీనివాస్,కార్యదర్శి బెజ్జారపు లవన్,పట్టణ సమ న్వయకర్త మండలజీ సూరజ్, పట్టణ ప్రధాన కార్యదర్శులు తిరుమందాస్ సత్యనారాయణ, సంఘీ మాధవ్, నాయకులు పాత నాగరాజు,గుండి రాజే శ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగ భక్తురాలికి ప్రత్యేక దర్శనం

**కుటుంబ సభ్యులకు భోజన సదుపాయం.**

వేములవాడ, జూలై 28 (వుదయం ప్రతినిధి) : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ శ్రీ భీమేశ్వరస్వామి ఆలయంలో వికలాంగ మహిళకు ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించారు. ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి ఆలయంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి దర్శనానికి వచ్చిన వికలాంగ మహిళను గుర్తించి, ఆమెకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకంగా శ్రీ భీమేశ్వరస్వామివారి దర్శనం చేయించారు.అనంతరం వికలాంగ మహిళతో పాటు ఆమె కుటుంబ సభ్యులకు ఆలయ ఆధ్వర్యంలో భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. ప్రత్యేక అవసరాలు ఉన్న భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు దేవస్థానం ప్రాధాన్యత ఇస్తోందని, భక్తులకు అవసరమైన సేవలను మరింత మెరుగ్గా అందించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని ఆలయ అధికారులు తెలిపారు.

# నేరెళ్ల అభివృద్ధికి పక్కా ప్రణాళిక

**గ్రామసభలో సర్పంచ్ కాసారపు బాల గౌడ్**

ధర్మపురి జూలై 28 (వుదయం ప్రతినిధి)నేరెళ్ల గ్రామ పంచాయతీ కార్యాల యంలో సర్పంచ్ కాసారపు బాల గౌడ్ అధ్యక్షతన గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక గ్రామసభను ఘనంగా నిర్వహించారు.గ్రామా భివృద్ధియే లక్ష్యంగా అందరి భాగ స్వామ్యంతో ప్రణాళికలు రూపొంది స్తున్నట్లు సర్పంచ్ తెలిపారు.తాగు నీరు, సీసీ రోడ్లు,డ్రైనేజీలు,వీధిదీ పాలు, పారిశు ధ్య నిర్వహణతో పాటు ప్రాథమిక సౌకర్యాల కల్ప నకు పెద్దపీట వేస్తున్నామని వెల్ల డించారు.సంక్షేమ పథకాలు అర్హు లందరికీ అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.గ్రామస్తులు తెలిపిన పలు సమస్యలపై సర్పంచ్ సానుకూలం గా స్పందిస్తూ, వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ





ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్ వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు, స్వయం సహాయక సంఘాల మహి ళలు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం మండల ప్రవాస్ అభియాన్

మల్యాల మండలం జూలై 28 ( వుదయం ప్రతినిధి )
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమంబిజెపి మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో (ూ×=) లో భాగంగా 24 గంటల మండల ప్రవాస్ అభియాన్ సందర్భంగా27-07-2026.28-07-2026న తాటిపల్లి, లంబడిపల్లె,మల్యాల, సర్వపూర్ గ్రామాల్లో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బత్తుల లక్ష్మీనారాయణ సంయోజకులుగా పాల్గొన్నారు.
కార్యకర్త నివాసంలో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, శక్తి కేంద్ర ఇన్‌చార్జీలు, దీూూ-2లతో సమావేశం నిర్వహించి ూ×= ప్రక్రియ, ఓటరు జాబితా సవరణ, ప్రతి అర్హత కలిగిన ఓటరు పేరు నమోదు, మరణించిన వారి పేర్లు, డూప్లికేట్ నమోదుల తొలగింపు వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా జిల్లా



అధ్యక్షుడు బత్తుల లక్ష్మీనారాయణ గారు మాట్లాడుతూ, ప్రతి బూత్‌లో 100% అర్హులైన ఓటర్ల నమోదు లక్ష్యంగా పనిచేయాలని, ప్రతి ఇంటిని సందర్శించి ఓటరు వివరాలను ధృవీకరించాలని, దీూలు--దీూూ-2లు సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన ప్రతి ఓటరు పేరును ఓటరు జాబితా ఉండేలా చూడాలని పిలుపునిచ్చారు. అనంతరం దీూలతో సమావేశం నిర్వహించి, ూ×= కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అందించారు.
ఈ కార్యక్రమంలో బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, బొట్ల ప్రసాద్,సంఘని రవి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు టైటాన్స్, బీజవయ్య మండల అధ్యక్షుడు పొనుగంటి గౌతం, ప్రధాన కార్యదర్శి పొన్నం సాయికుమార్, పిల్లి రాజశేఖర్, నక్క ఆనందం,నీలం రవి,అల్వాల మధు,బాలికంగా స్వామి, పంబాల గంగాధర్, సంఘ శంకర్,బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## పోనకల్ రైతు వేదికలో విత్తన మేళా ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచన



జన్నారం,జూలై 28 (వుదయం విలేఖరి)జన్నారం మండల కేంద్రంలోని పోనకల్ రైతు వేదిక లో సోమవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన మేళా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అజ్మీరా నందు నాయక్ మాట్లాడుతూ, రైతుల కోసం ప్రభుత్వం ఆరుతడి పంటల విత్తనాలైన కందులు, పెసర్లు పోనకల్ రైతు వేదిక వద్ద అందుబాటులో ఉంచామని తెలిపారు.రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అలాగే మంచిర్యాల డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణ మాట్లాడుతూ, ప్రస్తుతం ఎల్నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని అన్నారు. వరి వేస్తే పంట చివరి దశలో నీరు సరిపోక నష్టపోయే ప్రమాదం ఉందని, అందుకే రైతులు వరికి బదులు కంది, పెసర, జొన్న, మినుములు లాంటి ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గుర్రం మోహన్ రెడ్డి,మంద రాజేశ్, మచ్చ శంకరయ్య తదితర గ్రామాల రైతులు, మండల వ్యవసాయ అధికారి ఎస్. వీరన్న, వ్యవసాయ విస్తరణ అధికారులు సయ్యద్ అక్రముల్ల, కే.లవన్, బదావత్ అఖిల్,కె.దివ్య, కృషి సఖీలు రజిత,అంజలి పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందుతున్న టీచర్ కు సన్మానం.



ఆసిఫాబాద్ ( వుదయం ప్రతినిధి )
ఈనెల 31న పదవీ విరమణ పొందుతున్న, చిట్టూరి అలివేణి ఎంపీపీ ఎస్ నామనగర్ టీచర్ పదవి విరమణ బుధవారం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆరెగూడ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ పర్శ చంద్రశేఖర్ హాజరై అలివేణి దంపతులను సన్మానించారు. ఆరెగూడ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ పర్శ చంద్రశేఖర్ మాట్లాడుతూ, రిటర్మెంట్ బెనిఫిట్స్, ప్రభుత్వానికి పంపినము మరియు శేష జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో నమ నగర్ ప్రధానోపాధ్యాయులు, శ్యామల వల్ల కొండ సర్పంచ్ సంధ్యారాణి, గొల్ల గూడ ప్రధానోపాధ్యాయులుకంబాల జయందర్, అమ్మదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీదేవి. వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఏరియా ఆస్పత్రి వైద్య సేవలు సింగరేణి కార్మికులు ఉపయోగించుకోవాలి...

**-సింగరేణి చీఫ్ మెడికల్ అధికారి కిరణ్ రాజ్**



మంచిర్యాల/ రామకృష్ణాపూర్ /జూలై 28 (వుదయం ప్రతినిధి)
మందమర్రి ఏరియాలోని సింగరేణి ఆస్పత్రిలో అందించే వైద్య సేవలను సింగరేణి కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఉపయోగించుకోవాలని సింగరేణి చీఫ్ మెడికల్ అధికారి కిరణ్ రాజ్ తెలిపారు. మంగళవారం రామకృష్ణాపూర్ లోని సింగరేణి ఆసుపత్రిని చీఫ్ మెడికల్ అధికారి కిరణ్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రి డివైసిఎంఒ డాక్టర్ మధు కుమార్ తో కలిసి ఆసుపత్రి వార్డులన్నీ తిరుగుతూ రోగులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సింగరేణి ఆసుపత్రిలో కార్పొరేట్ వైద్యం అందిస్తున్నాం అని, సింగరేణి యాజమాన్యం కార్మికుల వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యం విషయంలో రాజీ పడకుండా వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ఆసుపత్రుల్లో వైద్యుల కొరత లేకుండా చూస్తున్నామని అన్నారు. రోగులకు వైద్యం అందించే విషయంలో సంస్థ అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ ఆఫీసర్ మదర్ సాహెబ్, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# 30 న వాహనాల వేలంపాట

ఆసిఫాబాద్ ( వుదయం ప్రతినిధి )కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్. లక్ష్మా నాయక్ సమక్షంలో ఈ నెల 30వ తేదీ గురువారం నాడు ఉదయం 10:30 గంటలకి వివిధ కేసుల్లో అక్రమ రవాణా లో పట్టుబడిన వాహనాలకు ఎక్సైజ్ స్టేషన్ కాగజ్ నగర్ నందు వేలం పాట ఉంటుందని ఇన్స్పెక్టర్ రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగలవారు వేలంలో పాల్గొనగలరని,పూర్తి
వివరాల కొరకు ఎక్సైజ్ స్టేషన్ కాగజ్ నగర్ నందు సంప్రదించి, పూర్తి వివరాలు తెలుసుకుని వేలం పాట లో పాల్గొనాలని కోరారు.

# ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు**






లక్షెట్టిపేట,జూలై 28 (వుదయం న్యూస్):ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు.
మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ పురోగతిపై మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్‌పర్సన్, బూత్ స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని, ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ లో ఎటువంటి లోపాలు, వ్యత్యాసాలు ఉన్నా వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా, భూ భారతి దరఖాస్తులను రికార్డులను అనుసరించి,
క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దిలీప్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పోనకల్‌లో సర్ పై గ్రామసభ

**6795 మందిలో 5575 మంది ఓటర్ల నమోదు**



జన్నారం,జూలై 28 (వుదయం విలేఖరి) జన్నారం మండలం పోనకల్ గ్రామపంచాయతీలో సర్పంచ్ జక్కు సుష్మ- భూమేష్ అధ్యక్షతన మంగళవారం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్ ) పై గ్రామసభ నిర్వహించారు.ఈ సమావేశంలో తాసిల్దార్ బక్కయ్య మాట్లాడుతూ..గ్రామంలో మొత్తం 7 బూత్‌లు ఉ ండగా,6795 మంది ఓటర్లు ఉన్నారని ఇందులో 5575 మంది సర్ ప్రక్రియను నమోదు చేసుకున్నారని తెలిపారు. 1176 మంది పేర్లు షిఫ్ట్,డెత్,డబుల్ కారణంగా తొలగింపు జాబితాలో ఉ న్నాయని అన్నారు.ఇంకా పేర్లు నమోదు కాని వారు ఆగస్టు 3వ తేదీలోపు బీఎల్ఓ ను కలిస్తే నమోదు చేస్తారని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ గ్రామసభలో వార్డు సభ్యులు శ్రీకాంత్, శేఖర్, ఏఎంసి వైస్ చైర్మన్ ఫస్సిఉల్లాహ్, ఆర్ ఐ వెంకటేశం,కార్యదర్శి రాహుల్,బిల్ కలెక్టర్ అనిల్, బీఎల్ఓ లు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో బద్దిపోచమ్మకు ఘనంగా బోనాల సమర్పణ



వేములవాడ, జూలై 28 (వుదయం ప్రతినిధి) : ఆషాఢ మాసం సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం బద్దిపోచమ్మ అమ్మవారికి సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామికి జోట కోడెలు కట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జోట గొర్రెపిల్లలతో, దప్పు చప్పుళ్ల నడుమ భక్తిశ్రద్ధలతో బద్దిపోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారు.ఈ కార్యక్రమం గత 13 సంవత్సరాలుగా ఆనవాయితీగా నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు పిన్నింటి హన్మాండ్లు తెలిపారు. వ్యాపారాలు అభివృద్ధి చెందాలని, కుటుంబాలు సుఖశాంతులతో ఉండాలని, రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి ప్రజలంతా సుభిక్షంగా జీవించాలని శ్రీ రాజరాజేశ్వర స్వామి, బద్దిపోచమ్మ తల్లిని ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, యెల్ల పోశెట్టి, ప్రధాన కార్యదర్శి ఎడ్ల నాగరాజు, కోశాధికారి దయ్యాల శ్రీనివాస్‌తో పాటు చేనిల్లపతి లతో
పాటు వ్యాపారుల సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటింటికీ వెళ్లి ఈ-కేవైసీ సేకరణ..

***ఈ నెల 31 లోపు ఈ కేవైసీ పూర్తి చేయండి***
***ఇంటింటికి వెళ్లి సేవలందిస్తున్న రేషన్ డీలర్***



నిజాంసాగర్ జూలై 28(వుదయం ప్రతినిధి):రేషన్ లబ్ధిదారులు ఈ నెల 31వ తేదీలోపు తప్పనిసరిగా ఈ-కేవైసీ పూర్తి చేయించుకోవాలని ప్రభుత్వం సూచించినప్పటికీ, ఇంకా చాలామంది స్పందించడం లేదని రేషన్ డీలర్లు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో నిజాంసాగర్ మండలంలోని బంజపల్లి, సుల్తాన్‌నగర్ గ్రామపంచాయతీల పరిధిలో మంగళవారం రేషన్ డీలర్ సయ్యద్ ఖాజా మొయినోద్దీన్ ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారుల ఈ-కేవైసీ వివరాలను సేకరించి నమోదు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిరంతరం పొందేలా ఈ-కేవైసీ పూర్తి చేయించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థులు ఉమ్మడి జిల్లా పరిధిలోని తమ స్వగ్రామాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, నిజాంసాగర్ రేషన్ డీలర్‌ను సంప్రదించి స్థానికంగానే ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకుంటున్నట్లు తెలిపారు.
దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు సమయం, ప్రయాణ వ్యయం ఆదా అవుతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ సయ్యద్ ఖాజా మొయినోద్దీన్ మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీ వరకు మాత్రమే ఈ-కేవైసీకి గడువు ఉన్నందున ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారుడు తప్పనిసరిగా ఈ ప్రక్రియను పూర్తి చేయించుకోవాలి. చివరి వరకు వేచి చూడకుండా ముందుగానే ఈ-కేవైసీ చేయించుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవు అన్నారు. మరోవైపు, వృద్ధులు, దివ్యాంగులు, అనారోగ్యంతో బయటకు రాలేని లబ్ధిదారుల కోసం ఇంటింటికీ వెళ్లి ఈ-కేవైసీ నిర్వహిస్తున్నాం. ప్రజలందరూ సహకరించి ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని ఆయన కోరారు.